



ప్రజాస్పూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 28-09-2026 | సంపుటి - 31 | సంచిక - 126 | రూ : 4 | పేజీలు: 8



డ్రైవింగ్ లైసెన్స్‌కు ఫోన్ నంబరు లింక్... గాబరా వద్దు!

- చేయకపోతే లైసెన్స్ రద్దవుతుందనేది అపోహ
- చేసుకుంటే మంచిది
- ఇంట్లోనే చేసుకునే వెసులుబాటు

హైదరాబాద్: డ్రైవింగ్ లైసెన్స్‌కు ఫోన్ నంబరు లింకు చేయించుకోవాలని, ఈ నెలాఖరులోపు చేయించుకోని పక్షంలో లైసెన్స్ రద్దవుతుందని కొన్ని రోజులుగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఈ పోస్టులు చూసి లింక్ చేయించుకోకపోతే లైసెన్స్ రద్దవుతుందనే భయంతో పలువురు ఆర్టీవో సంబంధిత కార్యాలయాలకు పరుగులు తీస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి వార్తలు ఎవరూ నమ్మొద్దని, డ్రైవింగ్ లైసెన్స్ కాలపరిమితి అయిపోయిన తర్వాత కూడా నెల వరకు, కొన్ని పరిమితులతో పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుందని, అలాంటిది కేవలం ఫోన్ నంబరు లింక్ లేదని డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే ప్రసక్తే లేదని రవాణాశాఖ తరువాయి 2లో

ఆరు నెలల్లో 'మాస్టర్ ప్లాన్'

- 820 చదరపు కిలోమీటర్లు.. 71 గ్రామాలు
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధి సంస్థ ప్రణాళిక



హైదరాబాద్: హైదరాబాద్ సమీపంలోని భారత్ ఫ్యూచర్‌సిటీ పరిసర ప్రాంతాల్లోని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు అధికారులు 'మాస్టర్ ప్లాన్' రూపొందిస్తున్నారు. వచ్చే ఏడాది ఉగాది పండగకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ బృహత్ ప్రణాళికను ఆవిష్కరింపజేయనున్నారు. సుమారు 820 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం... 71 గ్రామాల పరిధి మొత్తం వర్తించేలా మాస్టర్ ప్లాన్ ఉండనుంది. తరువాయి 2లో



నేటి నుంచి పట్టభద్రుల ఓటర్ల నమోదు

2లో



తొలి ఎల్ఎన్‌జీ రైలు షురూ

జెండా ఊపిన అమిత్ షా


- దేశంలో తొలిసారిగా పరుగులు తీసిన ఎల్ఎన్‌జీ రైలు
- సబర్మతిలో ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా
- డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించే టెక్నాలజీ
- భారీగా ఆదా కానున్న ఇంధన ఖర్చు, తగ్గనున్న కాలుష్యం
- ఈ పర్యటనలో రూ.1542 కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టులకు శ్రీకారం

భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలిసారిగా ద్రవీకృత సహజ వాయువు (LNG) ఇంధనంతో నడిచే రైలును కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఆదివారం సబర్మతిలో జెండా ఊపి ప్రారంభించారు. రైల్వే కార్యకలాపాల్లో డీజిల్‌కు తరువాయి 2లో

96 బోయింగ్ విమానాల్లో లోపాలు..

భారత్‌పై తీవ్ర ప్రభావం

- బోయింగ్ 737 మ్యాక్స్ విమానాల్లో కొత్త సాఫ్ట్‌వేర్ లోపం గుర్తింపు
- భారత్‌లో ఆకాశ ఎయిర్, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 96 విమానాలపై ప్రభావం
- ల్యాండింగ్ సమయంలో ఆటోమేటెడ్ గైడెన్స్ సిస్టమ్ ఆగిపోయే అవకాశం 2లో
- భద్రతకు ముప్పులేదని, శాశ్వత పరిష్కారంపై పనిచేస్తున్నామని తెలిపిన బోయింగ్



దేశంలోనే ఏపీ టాప్

అధికారులకు చంద్రబాబు అభినందనలు

- ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్‌కు జాతీయ స్థాయిలో గోల్డ్ అవార్డు
- రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖకు సిల్వర్ పురస్కారం
- రెండు విభాగాల అధికారులను ప్రత్యేకంగా అభినందించిన సీఎం చంద్రబాబు
- డిజిటల్ పాలనలో ఏపీ ప్రగతికి ఇది నిదర్శనమని వ్యాఖ్య




- అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రచారానికి దక్కిన ప్రతిష్ఠాత్మక గుర్తింపు

డిజిటల్ పాలన, సాంకేతిక ఆవిష్కరణలలో ఆంధ్రప్రదేశ్ మరోసారి జాతీయ స్థాయిలో తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రానికి చెందిన రెండు కీలక ప్రభుత్వ విభాగాలకు ప్రతిష్ఠాత్మక అవార్డులు లభించడంపై ఆయన తరువాయి 2లో

ADR నివేదిక: 4 ఏళ్లలో

111 మంది ఎంపీలు, ఎమ్మెల్యేల జంప్!

- 2022-26 మధ్య 111 మంది సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు పార్టీలు మారినట్లు ఏడీఆర్ నివేదిక
- అత్యధికంగా నాగాలాండ్‌లో 32 మంది, పశ్చిమ బెంగాల్‌లో 20 మంది ప్రజాప్రతినిధుల ఫిరాయింపు
- పార్టీ మారిన వారిలో అత్యధికులు నాగా పీపుల్స్ ఫ్రంట్ (32), బీజేపీ (29)లో చేరారు
- ఎన్‌డీపీపీ, తృణమూల్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీల



నుంచి అత్యధికంగా వలసలు

- ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినతరం చేయాలని ఏడీఆర్ సిఫార్సు

భారత రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల పర్వం యథేచ్ఛగా కొనసాగుతోంది. కేవలం నాలుగేళ్ల వ్యవధిలో దేశవ్యాప్తంగా 111 మంది సిట్టింగ్ ఎంపీలు, తరువాయి 2లో



ఐదేళ్లకు మళ్లీ.. ఎన్నారై భక్తులకు

తిరుమల హుండీ నాణేలు!

- 'సెవెన్ హిల్స్ టు సెవెన్ కాంటినెంట్స్' పేరుతో ఏపీఎన్ఆర్టీ పునఃప్రారంభం
- టీడీపీ హయాంలో మొదలై ఆగిపోయిన కార్యక్రమానికి మళ్లీ జీవం
- ప్రస్తుతం 20 డాలర్ల విలువైన అమెరికా నాణేల బాక్సుల విక్రయం
- తాడేపల్లి కార్యాలయంలో నాణేలు పొందవచ్చన్న ఏపీఎన్ఆర్టీ అధ్యక్షుడు

తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు సమర్పించిన విదేశీ నాణేలను ఎన్ఆర్ఐలకు అందుబాటులోకి తెచ్చే కార్యక్రమం ఐదేళ్ల విరామం తర్వాత మళ్లీ ప్రారంభ తరువాయి 2లో

హెచ్-1బీ వీసాలో భారీ మార్పులు

ఏడాదిలో కొత్త రూల్స్!

- విదేశీ కార్మిక వీసా మోసాలపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కార్
- అరెస్టులకు సిద్ధంగా ఉన్నామన్న అమెరికా కార్మిక శాఖ ఉన్నతాధికారి
- కాగ్నిజెంట్, క్లౌడెరా వంటి సంస్థల వీసా దరఖాస్తులు సస్పెండ్
- అమెరికన్ల ఉద్యోగాల పరిరక్షణే లక్ష్యంగా కఠిన చర్యలు 2లో



ఆరు నెలల్లో 'మాస్టర్ ప్లాన్'

హైదరాబాద్: హైదరాబాద్ సమీపంలోని భారత్ ఫ్యూచర్‌సిటీ పరిసర ప్రాంతాల్లోని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు అధికారులు 'మాస్టర్ ప్లాన్' రూపొందిస్తున్నారు. వచ్చే ఏడాది ఉగాది పండగకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ బృహత్ ప్రణాళికను ఆవిష్కరింపజేయనున్నారు. సుమారు 820 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం... 71 గ్రామాల పరిధి మొత్తం వర్తించేలా మాస్టర్ ప్లాన్ ఉండనుంది. ప్రస్తుత, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఉండాలన్న లక్ష్యంతో పట్టణ ప్రణాళికల రూపకల్పనలో విశేష అనుభవమున్న సింగపూర్ సంస్థకు బాధ్యత అప్పగించారు. ప్రణాళికను రూపొందించేందుకు 9 నెలలు పడుతుందంటూ సంస్థ ప్రతినిధులు అభ్యర్థించినా.. ఆరు నెలల్లో కచ్చితంగా కావాలంటూ ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి సంస్థ (ఎఫ్‌సీడీఏ) అధికారులు వారిని ఒప్పించారు. దీంతో సింగపూర్ సంస్థ ప్రతినిధులు కొన్నిరోజుల క్రితం హైదరాబాద్‌కు వచ్చి ఫ్యూచర్‌సిటీ పరిధిలోని గ్రామాల ఉపగ్రహ చిత్రాలు, సమాచారాన్ని సేకరించారు.

'భారత్ ఫ్యూచర్ సిటీ' వెలుపల..

రాజధాని నగరానికి సమీపంలోని మీర్‌ఖాన్‌పేట్ ముచ్చర్ల గ్రామాల మధ్యలో 30,000 ఎకరాల్లో ఫ్యూచర్‌సిటీని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తోంది. ఫ్యూచర్‌సిటీ వెలుపలంతా గ్రామాలున్నాయి. భవిష్యత్తులో అక్కడ బహుళ అంతస్తుల భవనాలు నిర్మించాలన్నా, గేటెడ్ కమ్యూనిటీలు ఏర్పాటవ్వాలన్నా.. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు నెలకొల్పాలన్నా మాస్టర్‌ప్లాన్ కచ్చితంగా అవసరం. బిల్డ్‌నౌ ద్వారా దరఖాస్తులు చేసుకున్న వారికే నిర్మాణ అనుమతులు లభించనున్నాయి. ఎఫ్‌సీడీఏలో పార్కులు.. పర్యాటక ప్రాంతాలకు మాస్టర్‌ప్లాన్‌లో అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నారు. దీంతోపాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రహదారులను నిర్మించనున్నారు. కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీల లేఅవుట్లకు అనుమతులు ఇచ్చేటప్పుడు ఎఫ్‌సీడీఏ నిబంధనలకు అనుగుణంగా సెట్‌బ్యాక్స్ స్థలాలను నిర్ధారించనున్నారు. భారత్ ఫ్యూచర్‌సిటీ మీదుగా వెళ్లనున్న రతన్‌టాటా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రోడ్ 1కు అనుసంధానంగా రహదారులను అభివృద్ధి చేయనున్నారు. ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, కందుకూరు, యాచారం, కడ్తాల్, మంచాల, ఆమనగల్లు మండలాల్లోని రహదారులను ఫ్యూచర్‌సిటీ అభివృద్ధి సంస్థ పరిధిలోని రోడ్లతో అనుసంధానించనున్నారు. తాగునీటి సరఫరా లైన్లను ప్రత్యేకంగా రూపొందిస్తున్నారు. ఫ్యూచర్ సిటీకోసం జలమండలి నిర్మిస్తున్న ప్రత్యేక పైప్‌లైన్లకు వీటిని అనుసంధానించే అవకాశాలను అధికారులు పరిశీలిస్తున్నారు.

తొలి ఎల్ఎన్‌జీ రైలు షురూ.. జెండా ఊపిన అమిత్ షా

భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. దేశంలోనే తొలిసారిగా ద్రవీకృత సహజ వాయువు (LNG) ఇంధనంతో నడిచే రైలును కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ఆదివారం సబర్మతిలో జెండా ఊపి ప్రారంభించారు. రైల్వే కార్యకలాపాల్లో డీజిల్‌కు ప్రత్యామ్నాయంగా ఎల్ఎన్‌జీ వాడకానికి ఈ కార్యక్రమం శ్రీకారం చుట్టింది. సాంప్రదాయ డీజిల్ ఇంధనంపై ఆధారపడటాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ప్రోత్సహించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఇందుకోసం డ్రైవింగ్ పవర్ కార్స్ (DPC) ఇంజిన్లను డీజిల్‌ప్లస్ ఎల్ఎన్‌జీ డ్యూయల్-ఫ్యూయల్ సిస్టమ్‌గా అభివృద్ధి చేశారు. సబర్మతి ఇంటిగ్రేటెడ్ కోచింగ్ డిపోలో 1,400 హార్స్‌పవర్ సామర్థ్యం గల రెండు డీపీసీలను ఈ కొత్త విధానానికి మార్చారు. ఈ టెక్నాలజీ పనితీరును నిర్ధారించుకునేందుకు, మార్పిడి చేసిన రెండు డీపీసీలపై 2,000 కిలోమీటర్లకు పైగా ఫీల్డ్ ట్రయల్స్ విజయవంతంగా పూర్తి చేశారు. రైల్వే శాఖ విడుదల చేసిన ట్రయల్ డేటా ప్రకారం, ఈ డ్యూయల్-ఫ్యూయల్ సిస్టమ్ ద్వారా డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించవచ్చు. దీనివల్ల ఇంధన ఖర్చు గణనీయంగా ఆదా అవ్వడంతో పాటు కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ ఆక్సైడ్ల వంటి కాలుష్య కారకాల ఉద్గారాలు కూడా తగ్గుతాయి. ఒక డీపీసీపై ఏటా రూ.11.9 లక్షలు, ఎనిమిది కోచ్‌ల రైలుపై సుమారు రూ.23.9 లక్షల వరకు ఆదా అవుతుందని రైల్వే శాఖ అంచనా వేసింది. ప్రతి డీపీసీలో 2,200 లీటర్ల సామర్థ్యంతో కూడిన ఎల్ఎన్‌జీ ట్యాంకును అమర్చారు. ఇందులో 850900 కిలోల వరకు ఎల్ఎన్‌జీని నింపవచ్చు. ఒక్కసారి ట్యాంకును పూర్తిగా నింపితే రైలు సుమారు 1,600 కిలోమీటర్ల వరకు ప్రయాణిస్తుంది. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా రూ.1,542 కోట్లకు పైగా విలువైన పలు రైల్వే ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇందులో భాగంగా సబర్మతిలో రూ.700 కోట్లతో నిర్మించిన WAG12 లోకోమోటివ్ నిర్వహణ షెడ్‌ను ప్రారంభించి, ఒక ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌ను జెండా ఊపి పంపించారు.

ఐదేళ్లకు మళ్లీ.. ఎన్నారై భక్తులకు
తిరుమల హుండీ నాణేలు!

తిరుమల శ్రీవారి హుండీలో భక్తులు సమర్పించిన విదేశీ నాణేలను ఎన్ఆర్ఐలకు అందుబాటులోకి తెచ్చే కార్యక్రమం ఐదేళ్ల విరామం తర్వాత మళ్లీ ప్రారంభమైంది. 'సెవెన్ హిల్స్ టు సెవెన్ కాంటినెంట్స్' పేరుతో ఆంధ్రప్రదేశ్ నాన్ రెసిడెంట్ తెలుగు (ఏపీఎన్ఆర్‌టీ) సొసైటీ ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని పునరుద్ధరించింది. శ్రీవారి హుండీలోని నాణేలను పవిత్రంగా భావించే ఎన్ఆర్ఐల కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు.

అసలేంటీ కార్యక్రమం?

తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తులు, ముఖ్యంగా విదేశాల్లో స్థిరపడినవారు, హుండీలో విదేశీ కరెన్సీ నోట్లతో పాటు నాణేలను కూడా కానుకగా సమర్పిస్తుంటారు. అయితే, ఆర్బీఐ నిబంధనల ప్రకారం బ్యాంకులు విదేశీ కరెన్సీ నోట్లను మాత్రమే స్వీకరిస్తాయి కానీ నాణేలను తీసుకోవు. దీంతో టీటీడీ వద్ద ప్రతీ ఏటా పెద్ద మొత్తంలో విదేశీ నాణేలు నిల్వ ఉండిపోతున్నాయి. ఈ సమస్యకు పరిష్కారంగా, ఈ నాణేలను టీటీడీ నుంచి కొనుగోలు చేసి ఎన్ఆర్ఐలకు అందించాలనే వినూత్న ఆలోచనతో 2019కి ముందు నాటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఏపీఎన్ఆర్‌టీ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఆ సమయంలో సుమారు రూ.10 లక్షల విలువైన అమెరికా నాణేలను టీటీడీ నుంచి కొనుగోలు చేసింది.

ఐదేళ్లుగా నిలిచిపోయిన కార్యక్రమం

2019లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కార్యక్రమం పూర్తిగా నిలిచిపోయింది. దీంతో అప్పట్లో కొనుగోలు చేసిన నాణేలన్నీ ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ వద్దనే ఉండిపోయాయి. తాజాగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో, ఏపీఎన్ఆర్‌టీ సొసైటీ ఈ కార్యక్రమానికి మళ్లీ జీవం పోసింది. శ్రీవారి పాదాల చెంతకు చేరిన ఈ నాణేలను పవిత్రమైనవిగా భావించే ఎన్ఆర్ఐలకు అందించాలని నిర్ణయించింది.

డ్రైవింగ్ లైసెన్స్‌కు ఫోన్ నంబరు లింక్

హైదరాబాద్: డ్రైవింగ్ లైసెన్స్‌కు ఫోన్ నంబరు లింకు చేయించుకోవాలని, ఈ నెలాఖరులోపు చేయించుకోని పక్షంలో లైసెన్స్ రద్దవుతుందని కొన్ని రోజులుగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఈ పోస్టులు చూసి లింక్ చేయించుకోకపోతే లైసెన్స్ రద్దవుతుందనే భయంతో పలువురు ఆర్టీవో సంబంధిత కార్యాలయాలకు పరుగులు తీస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇలాంటి వార్తలు ఎవరూ నమ్మొద్దని, డ్రైవింగ్ లైసెన్స్ కాలపరిమితి అయిపోయిన తర్వాత కూడా నెల వరకు, కొన్ని పరిమితులతో పునరుద్ధరించుకునే అవకాశం ఉంటుందని, అలాంటిది కేవలం ఫోన్ నంబరు లింక్ లేదని డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసే ప్రసక్తే లేదని రవాణాశాఖ అధికారులు చెబుతున్నారు. ఆన్‌లైన్‌లో ఫోన్ నంబరు లింకు చేద్దామని ప్రయత్నించినప్పుడు కొందరికి 'లైసెన్స్ వివరాలు లేవు' అని చూపిస్తే కంగారు పడొద్దని... రాష్ట్రప్రభుత్వ సైట్‌లోని వివరాలు 'వాహన్ సారథి' సైట్‌లో పూర్తిగా నమోదు కాకపోవడం వల్లే ఇలా చూపిస్తోందని అధికారులు స్పష్టతనిచ్చారు.

సొంతంగా అనుసంధానం ఇలా...

దేశవ్యాప్తంగా వాహన్ సారథి పోర్టల్ అందుబాటులోకి వచ్చాక డ్రైవింగ్ లైసెన్స్ పనులన్నీ ఆన్‌లైన్‌లో చేసుకునే వెసులుబాటు వచ్చింది. https://sarathi.parivahan.gov.in లోకి వెళ్తే మొబైల్ నంబరు అప్‌డేట్ కాలమ్ కనిపిస్తుంది. అక్కడ వివరాలు ఇవ్వగానే మరో విండో వస్తుంది.

నేటి నుంచి పట్టభద్రుల ఓటర్ల నమోదు

హైదరాబాద్: మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్, వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ల నమోదు ప్రక్రియకు ఎన్నికల సంఘం అధికారులు సోమవారం నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. ఈ ఏడాది నవంబరు 1 నాటికి.. డిగ్రీ పూర్తిచేసి మూడేళ్లు పూర్తయిన పట్టభద్రులు ఓటర్లుగా నమోదుకు అవకాశం ఉంది. ఇందుకుగాను ఫారం 18 నింపాల్సి ఉంటుంది. నవంబరు 6 వరకు ఓటర్ల నమోదుకు ఎన్నికల అధికారులు అవకాశం కల్పించారు. డీఈవోలు, ఈఆర్వోలు, ఏఈఆర్వోల కార్యాలయాల వద్ద ఫారం 18 పత్రాలను అందుబాటులో ఉంచనున్నారు. పోస్టుద్వారా కూడా ఈఆర్వోలు, ఏఈఆర్వోలకు దరఖాస్తులను పంపించవచ్చు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల సంఘం వెబ్‌సైట్ http://ceotelangana.nic.in లో ఆన్‌లైన్ ద్వారా కూడా ఫారాన్ని సమర్పించవచ్చు. మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్, వరంగల్ ఖమ్మం నల్గొండ నియోజకవర్గాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాల గడువు 2027 మార్చితో ముగియనుంది.

భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతి.. పరీవాహక ప్రాంతాలకు హెచ్చరిక

భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వస్తున్న వరద ప్రవాహంతో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద ఉద్ధృతి 8 నుంచి 9 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 40 అడుగులకు చేరింది. కూనవరం వద్ద 14.8 మీటర్లు, పోలవరం వద్ద 9.98 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ధవళేశ్వరం సర్ అర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 5.61 లక్షల క్యూసెక్కులుగా కొనసాగుతోంది. వరద గరిష్ఠ స్థాయికి చేరిన అనంతరం క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. వరద ప్రభావిత జిల్లాల్లో అత్యవసర సహాయక చర్యల నిమిత్తం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కల్వర్టులు, కాజ్‌వేల వద్ద ప్రమాదకర ప్రయాణాలు చేయవద్దని ఆయన ప్రజలను హెచ్చరించారు.

96 బోయింగ్ విమానాల్లో లోపాలు.. భారత్‌పై తీవ్ర ప్రభావం

ప్రముఖ విమాన తయారీ సంస్థ బోయింగ్ తమ 737 మ్యాక్స్ విమానాల్లో మరో సాఫ్ట్‌వేర్ లోపాన్ని గుర్తించింది. దీని ప్రభావం భారత్‌లో ఆకాశ ఎయిర్, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ సంస్థలు నడుపుతున్న సుమారు 96 విమానాలపై పడనుంది. ల్యాండింగ్ సమయంలో ఒకసారి విఫలమై, రెండోసారి వేరే మార్గంలో ప్రయత్నించే క్రమంలో (మిస్డ్ ల్యాండింగ్ అప్రోచ్) ఆటోమేటెడ్ ఫ్లైట్ గైడెన్స్ సిస్టమ్ పనిచేయడం ఆగిపోయే అవకాశం ఉందని బోయింగ్ వెల్లడించింది. పీటీఐ తన కథనంలో పేర్కొన్న వివరాల ప్రకారం, ఈ సమస్యపై బోయింగ్ గత నెలలోనే అన్ని 737 ఆపరేటర్లను అప్రమత్తం చేసింది. ఇలాంటి పరిస్థితుల్లో పైలట్లు ఆటోమేషన్ తగ్గిపోవడాన్ని గమనించవచ్చని, దీన్ని సురక్షితంగా ఎలా ఎదుర్కోవాలో ఇప్పటికే ఉన్న విధానాలను బలోపేతం చేస్తూ మార్గదర్శకాలను పంచుకున్నట్లు తెలిపింది. తాత్కాలిక నివారణ చర్యగా, 'మిస్డ్ అప్రోచ్' తర్వాత సిస్టమ్‌ను రీసెట్ చేయాలని ఆపరేటర్లకు సూచించింది. శాశ్వత పరిష్కారం కోసం తమ ఇంజనీర్లు ఒక సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌ను అభివృద్ధి చేస్తున్నారని బోయింగ్ ప్రతినిధి ఒకరు ధృవీకరించారు. భారత్‌లో ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వద్ద సుమారు 53, ఆకాశ ఎయిర్ వద్ద 43 బోయింగ్ 737 మ్యాక్స్ విమానాలు ఉన్నాయి. ఈ సమస్యపై ఆకాశ ఎయిర్ స్పందిస్తూ.. తమ విమానాల భద్రతకు ఎలాంటి ముప్పు లేదని, నిర్దేశిత విధానాలు, నియంత్రణ సంస్థల నిబంధనల ప్రకారమే సర్వీసులు కొనసాగుతున్నాయని స్పష్టం చేసింది. ప్రపంచవ్యాప్తంగా బోయింగ్ 2,400కు పైగా 737 మ్యాక్స్ విమానాలను డెలివరీ చేసింది. మరోవైపు, ఎయిర్‌బస్ సంస్థకు చెందిన కొన్ని ఏ321నియో విమానాల ఫ్యూసిలేజ్‌పై సర్ఫేస్ ప్రొటెక్షన్ కోటింగ్‌కు సంబంధించి నాణ్యతా లోపాన్ని గుర్తించినట్లు కూడా ఈ నివేదికలో పేర్కొన్నారు. భారత్‌లో ఇండిగో సంస్థ నడుపుతున్న సుమారు డజను విమానాల్లో ఈ సమస్య ఉన్నట్లు తెలుస్తోంది.

దేశంలోనే ఏపీ టాప్.. అధికారులకు చంద్రబాబు అభినందనలు

డిజిటల్ పాలన, సాంకేతిక ఆవిష్కరణలలో ఆంధ్రప్రదేశ్ మరోసారి జాతీయ స్థాయిలో తన సత్తా చాటిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రానికి చెందిన రెండు కీలక ప్రభుత్వ విభాగాలకు ప్రతిష్ఠాత్మక అవార్డులు లభించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారాలను సాధించిన ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్ (ఏపీడీసీ), సమాచార, పౌర సంబంధాల శాఖ (ఐ&పీఆర్) అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళితే, అమరావతి క్వాంటమ్ వ్యాలీకి సంబంధించి చేపట్టిన డిజిటల్, సోషల్ మీడియా ప్రచారం, అవగాహన కార్యక్రమానికి గాను ఏపీడీసీకి గోల్డ్ అవార్డు దక్కింది. దేశవ్యాప్తంగా అత్యంత పరిమిత సంఖ్యలో ప్రకటించిన గోల్డ్ అవార్డులలో ఒకటి మన రాష్ట్రానికి దక్కడం గర్వకారణమని సీఎం పేర్కొన్నారు. ఈ గుర్తింపు రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీ వినియోగంలో ఎంత ముందుందో చాటుతోందని అన్నారు. అదేవిధంగా, మీడియా అక్రిడిటేషన్, మేనేజ్‌మెంట్ సిస్టమ్ కోసం సమాచార, పౌర సంబంధాల శాఖకు సిల్వర్ అవార్డు లభించింది. దేశవ్యాప్తంగా ఇచ్చిన 30 సిల్వర్ అవార్డుల్లో ఏపీకి ఒకటి దక్కడం హర్షణీయమని చంద్రబాబు తెలిపారు. సాంకేతిక ఆధారిత పాలన, డిజిటల్ ఆవిష్కరణలలో ఆంధ్రప్రదేశ్ సాధిస్తున్న పురోగతికి ఈ జాతీయ స్థాయి గుర్తింపు ఒక నిదర్శనమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ విజయం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ గర్వకారణమని, భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని అధికారులను ప్రోత్సహించారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా అందించడంలో టెక్నాలజీ పాత్రను ఆయన ఈ సందర్భంగా మరోసారి నొక్కి చెప్పారు.

ఏడీఆర్ నివేదిక: 4 ఏళ్లలో 111 మంది ఎంపీలు, ఎమ్మెల్యేల జంప్!

భారత రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల పర్వం యథేచ్ఛగా కొనసాగుతోంది. కేవలం నాలుగేళ్ల వ్యవధిలో దేశవ్యాప్తంగా 111 మంది సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు ఒక పార్టీ నుంచి మరో పార్టీలోకి మారారని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ (ADR), నేషనల్ ఎలక్షన్ వాచ్ (NEW) సంస్థలు సంయుక్తంగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించాయి. 2022 నుంచి 2026 మధ్య కాలంలో చోటుచేసుకున్న ఈ రాజకీయ పరిణామాలపై జరిపిన విశ్లేషణలో ఆందోళనకరమైన వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఏడీఆర్ నివేదిక ప్రకారం, పార్టీలు మారిన వారిలో 26 మంది లోక్‌సభ ఎంపీలు, 7 మంది రాజ్యసభ ఎంపీలు, 78 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దేశంలోని 17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఈ ఫిరాయింపులు చోటుచేసుకున్నాయి. అత్యధికంగా నాగాలాండ్‌లో 32 మంది, పశ్చిమ బెంగాల్‌లో 20 మంది, తెలంగాణలో 9 మంది, గోవా మరియు పంజాబ్‌లలో చెరో 8 మంది ప్రజాప్రతినిధులు తమ పార్టీలను వీడి ఇతర పార్టీలలో చేరారు. పార్టీల విలీనాలు, రాజీనామా చేసి ఇతర పార్టీ టికెట్‌పై గెలవడం, అనర్హత వేటు తర్వాత మరో పార్టీలో చేరి విజయం సాధించడం వంటి అన్నికేసులను ఈ విశ్లేషణలో పరిగణనలోకి తీసుకున్నారు. అయితే, ఎన్నికల సంఘం నుంచి పూర్తిస్థాయి అధికారిక డేటా అందుబాటులో లేనందున ఈ జాబితా ఇంకా అసంపూర్ణంగానే ఉండవచ్చని ఏడీఆర్ పేర్కొంది.

ఏ పార్టీలకు ఎక్కువ లాభం?

ఫిరాయింపుల వల్ల అత్యధికంగా లాభపడిన పార్టీలలో నాగా పీపుల్స్ ఫ్రంట్ (NPF) అగ్రస్థానంలో ఉంది. మొత్తం 32 మంది ప్రజాప్రతినిధులు ఈ పార్టీలో చేరారు. 2025లో నాగాలాండ్‌లో జరిగిన ఒక భారీ విలీనమే దీనికి కారణం. ముఖ్యమంత్రి నెయిఫియు రియో నేతృత్వంలోని ఎన్‌డీపీపీకి చెందిన 32 మంది ఎమ్మెల్యేలు ఎన్‌పీఎఫ్‌లో విలీనమయ్యారు. "నాగాల ఆకాంక్షల కోసం ఒకే బలమైన ప్రాంతీయ పార్టీ" నిర్మాణం కోసమే ఈ నిర్ణయమని రియో అప్పట్లో ప్రకటించారు. ఇక భారతీయ జనతా పార్టీ (BJP) 29 మంది నేతలను చేర్చుకుని రెండో స్థానంలో నిలిచింది. వీరిలో ఆప్‌కు చెందిన ఏడుగురు రాజ్యసభ ఎంపీలు (స్వాతి మలివాల్, రాఘవ్ చద్దా, హర్భజన్ సింగ్ వంటి వారు) ఉండటం గమనార్హం. అలాగే గోవాలో 8 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, గుజరాత్‌లో నలుగురు, మణిపూర్‌లో ఐదుగురు జేడీ(యూ) ఎమ్మెల్యేలు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. అయితే, ఈ కాలంలో ఏ లోక్‌సభ ఎంపీ కూడా బీజేపీలో చేరకపోవడం గమనించాల్సిన విషయం. మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లో 2026 అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఓటమి తర్వాత, ఆ పార్టీకి చెందిన 20 మంది లోక్‌సభ ఎంపీలు తిరుగుబాటు చేసి, అంతగా ప్రాబల్యం లేని నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా (NCPI)లో విలీనమై బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏకు మద్దతు పలికారు.

నష్టపోయిన పార్టీలు, ఏడీఆర్ సిఫార్సులు

ఈ ఫిరాయింపుల వల్ల అత్యధికంగా నష్టపోయిన పార్టీలలో ఎన్‌డీపీపీ (25), తృణమూల్ కాంగ్రెస్ (20), కాంగ్రెస్ (19) ఉన్నాయి. మొత్తం ఫిరాయింపుల్లో 58% ఈ మూడు పార్టీల నుంచే జరగడం పరిస్థితికి అద్దం పడుతోంది. ఈ పరిణామాలపై ఏడీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ కింద ఉన్న ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని మరింత కఠినతరం చేయాలని సూచించింది.

హెచ్-1బీ వీసాలో భారీ మార్పులు ఏడాదిలో కొత్త రూల్స్!

అమెరికాలో అత్యంత కీలకమైన హెచ్ 1బీ వీసా విధానం రాబోయే ఏడాది కాలంలో గణనీయంగా మారనుంది. విదేశీ కార్మిక వీసాల విషయంలో జరుగుతున్న మోసాలపై ట్రంప్ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుండటంతో ఈ మార్పులు అనివార్యమని తెలుస్తోంది. ఈ మేరకు అమెరికా కార్మిక శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆంథోనీ డి'ఎస్పోసిటో స్వయంగా వెల్లడించారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన.. రాబోయే 365 రోజుల్లో విదేశీ కార్మిక వీసా కార్యక్రమంలో కీలక మార్పులు చోటుచేసుకుంటాయని స్పష్టం చేశారు. మోసాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు దర్యాప్తు బృందాలు ఆధారాలు సేకరిస్తున్నాయని తెలిపారు. "అరెస్టులకు మేం సిద్ధంగా ఉన్నాం. వాస్తవాలను అమెరికా ప్రజల ముందు ఉంచుతున్నాం" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు హెచ్ 1బీ వీసా మోసాలపై ప్రభుత్వం ఎంత సీరియస్‌గా ఉందో తెలియజేస్తున్నాయి. ఇప్పటికే కార్మిక శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ కార్యాలయం ఈ విచారణలో భాగంగా డజన్ల కొద్దీ సబ్‌పోనాలు జారీ చేయడంతో పాటు, పలు సంస్థల్లో సెర్చ్ వారెంట్లు కూడా అమలు చేసింది. ముఖ్యంగా క్రిమినల్ ఇన్వెస్టిగేషన్‌లో భాగంగా కాగ్నిజెంట్, క్లౌడెరా వంటి కొన్ని కంపెనీలకు సంబంధించిన వీసా దరఖాస్తులను తాత్కాలికంగా నిలిపివేశారు. నకిలీ దరఖాస్తులు, వేతనాల్లో అవకతవకలు, కార్మికుల దోపిడీ, అమెరికన్ ఉద్యోగులను తొలగించడం వంటి అంశాలపై అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యలు ప్రభుత్వ విస్తృత వ్యూహంలో భాగమని స్పష్టమవుతోంది. ఇప్పటికే కొంతమంది హెచ్ 1బీ వర్కర్ల ప్రవేశంపై ఆంక్షలను పొడిగించిన ప్రభుత్వం, వీసా దరఖాస్తులను సమీక్షించేటప్పుడు కంపెనీలు గతంలో ఉద్యోగులను తొలగించిన చరిత్రను (లేఆఫ్స్) కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఏజెన్సీలను ఆదేశించింది.

కార్మిక సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ముందుకు సాగాలి



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు కార్మికుల హక్కులు, సంక్షేమాన్ని కాపాడేందుకు సంఘటితంగా ముందుకు సాగాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టిబిజికెఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో సింగరేణి కార్మికుల సంక్షేమానికి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్మికుల సమస్యలను బలంగా ప్రశ్నించే గుర్తింపు పొందిన కార్మిక సంఘం అవసరమన్నారు. గుర్తింపు సంఘు ఎన్నికలు నిర్వహించకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం సరికాదని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు తెలిపారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా కార్మికుల సమస్యలపై పోరాడేందుకు టిబిజికెఎస్ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్మికులను సమీకరించి వారి హక్కులు, సమస్యలు, సంక్షేమ అంశాలపై నిరంతరం పోరాడాలని సూచించారు. సింగరేణి సంస్థ బలోపేతం, కార్మికుల హక్కుల పరిరక్షణ, వారి భవిష్యత్తుకు భద్రతే లక్ష్యంగా ఐక్యంగా ముందుకు సాగాలని కోరారు.కార్యక్రమంలో టిబిజికెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, సింగరేణి కార్మికులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అట్టహాసంగా శుభోదయ కాలనీ వినాయకుడి నిమజ్జన వేడుకలు



శేరిలింగంపల్లి,ప్రజాస్ఫూర్తి : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీలో వినాయక నిమజ్జన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. టీం ఈవైఎ సభ్యులు, కాలనీ నివాసి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు భక్తి, ఉత్సాహం, ఆటపాటలతో సందడిగా సాగాయి. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిమజ్జన కార్యక్రమానికి ముందు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు తమ మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం డప్పు వాయిద్యాలు, భక్తుల నినాదాల నడుమ వినాయకుడి నిమజ్జన ఊరేగింపు వైభవంగా కొనసాగింది. నిమజ్జన ఊరేగింపులో డప్పు వాయిద్యాల మోత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డప్పుల హోరుకు అనుగుణంగా మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ వేడుకలకు మరింత కళ తీసుకొచ్చారు.

*** టీం ఈవైఎ సమన్వయంతో ఘనంగా వేడుకలు**

టీం ఈవైఎ సభ్యుల సహకారంతో రామకృష్ణ ఆధ్వర్యంలో నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలనీవాసుల సమష్టి భాగస్వామ్యంతో భక్తి, సాంస్కృతిక సందడి కలగలిసిన ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి. చివరగా "గణపతి బప్పా మోరియా.. వచ్చే ఏడాది మళ్లీ రావాలి" అంటూ భక్తులు గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వ్యాపారవేత్త, లయన్స్ ఐ హాస్పిటల్ అధ్యక్షుడు మీలా మహదేవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లయన్స్ ఐ హాస్పిటల్‌లో మలక్‌పేట యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా ఉచిత వైద్య శిబిరానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి పరీక్షలతో పాటు షుగర్, బీపీ, 2డీ ఎకో, ఈసీజీ, లిపిడ్ ప్రొఫైల్, గుండె, స్త్రీ, ఎముకలు, రక్తనాళాలు, సాధారణ వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కె.వి. ప్రసాద్, వైస్ గవర్నర్లు కోడె సతీష్, గుడిపూడి వెంకటేశ్వర్లు,, కౌన్సిలర్ చిలుముల సునీల్ రెడ్డి, సెక్రటరీ పెండెం చంద్రశేఖర్, ట్రెజరర్ సి.హెచ్. శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ మిర్యాల సుధాకర్, వైస్ చైర్మన్ తోట శ్యాంప్రసాద్, పీఆర్వో రాచర్ల కమలాకర్, ప్రెసిడెంట్ యాదగిరి, చిలుముల సైదిరెడ్డి, మేనేజర్ తల్లాడ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం



ప్రజాస్ఫూర్తి,కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ పితామహుడిగా పేరుగాంచిన కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ మూడు తరాల ఉద్యమకారుడిగా, ప్రజల ముద్దుబిడ్డగా కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథపాలకురాలు జి. మణి మృదుల, టేకులపల్లి గ్రంథ పాలకులు నాగన్న గ్రంథాలయ సిబ్బంది, వినోద్ పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ లో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, భైంసా: కలెక్టరేట్లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పలువురు అధికారులు, సంఘాల నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, కొండా లక్ష్మణ్ బాపూజీ గొప్పతనాన్ని వివరించారు. భారత స్వాతంత్రం ఉద్యమం, నిజాం వ్యతిరేఖ, ప్రత్యేక తెలంగాణ ఉద్యమాలలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, సహాయ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, కుల సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అప్పం వీరయ్య మెమోరియల్ పద్మశాలి సంఘ భవనం కస్తూరి బజార్ నందు స్వాతంత్ర ఉద్యమ నాయకుడు, తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారుడు, శాసన సభ్యుడు, శాసనసభ డిప్యూటీ స్పీకర్, మాజీ రాష్ట్ర మంత్రి, తెలంగాణ జాతిపిత, న్యాయవాది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కో ఆపరేటివ్ ఆఫీసర్ కనిగిరి శ్రీరామ్, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాసరావు లు మాట్లాడుతూ నిగర్వి, నిజాయితీ పరుడు ఆచార కొండా లక్ష్మణ్ బాబూజీ స్వాతంత్ర ఉద్యమంలో తెలంగాణ తొలి మలిదశ ఉద్యమంలో తన చివరి క్షణాల వరకు నిస్వార్థంగా పోరాటం చేసిన మహా గొప్ప నాయకుడని అన్నారు. అనంతరం పద్మశాలి యువసేన కోఆర్డినేటర్ పున్న వెంకన్న ఆధ్వర్యంలో బాపూజీ జీవిత చరిత్ర మీద వ్యాసరచన పోటీలు 8 ప్రభుత్వ స్కూల్స్ కాలేజీలలో నిర్వహించగా .ప్రతి స్కూల్ నుండి ప్రథమ ద్వితీయ తృతీయ వచ్చినవారికి బహుమతులు అందజేశారు. .ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు గండూరి రమేష్, నాగుల శ్రీనివాస్, చలమల్ల నర్సింహ, యేలే సత్యనారాయణ, యలగందుల,దూలం నగేష్, సుదర్శన్, చిలువేరు నరసింహారావు, కడారి బిక్షం, య లగందుల సాయి, కనుకుంట్ల శారదా దేవి, గోడిశాల వెంకటేశ్వర్లు, బాల్నే క్రాంతి మిరియాల సుధాకర్, కొంగరి ఉపేందర్, చిదిరాల శోభ తదితరులు పాల్గొన్నారు.

బుల్లెట్ ట్రైన్ సాధన కోసం మేరు సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష



ప్రజాస్ఫూర్తి, సూర్యాపేట:సూర్యాపేట జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బుల్లెట్ ట్రైన్ రావాల్సిన అవసరం ఉందని బుల్లెట్ ట్రైన్ సూర్యాపేటకు వచ్చేవరకు మేరు సంఘం ముందుండి పోరాడుతుందని సూర్యాపేట పట్టణ మేరు సంఘం అధ్యక్షుడు మునగాల సతీష్ అన్నారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించేందుకు ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్న 45వ రోజు దీక్షలో ఆదివారం మేరు కులస్తులతో కలసి నిరాహార దీక్షలో కూర్చుని మాట్లాడారు. బుల్లెట్ ట్రైన్ కోసం నిర్వహించే ఏ కార్యక్రమానికైనా మేర సంఘం పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేరు సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు రేణిగుంట్ల నరేందర్, పట్టణ ప్రధాన కార్యదర్శి కర్నే ఉపేందర్, కోశాధికారి తేబరేణి కృష్ణ, గట్ల వర్షమ్మ, మునగాల సరస్వతి, గట్ల రమాశంకర్, పద్మావతి, వీరేష్, గట్ల సువర్ణ, లక్ష్మీనారాయణ, సాయి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాజ్యాధికార పార్టీ

ఫరుక్ నగర్ మండల అధ్యక్షుడిగా ఆవ జగన్



ప్రజాస్ఫూర్తి, షాద్నగర్: కొడంగల్ గడ్డ పైన జరిగిన బహిరంగ సభలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ఎమ్మె సంతోష్ ఆధ్వర్యంలో అధ్యక్షులు తీన్మార్ మల్లన్న చేతుల మీదుగా ఫారుక్ నగర్ మండల అధ్యక్షునిగా ఆవ జగన్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ మహా పాదయాత్రలో షాద్నగర్ నియోజకవర్గం అధ్యక్షులు ఎమ్మెసంతోష్‌నియోజకవర్గం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఆర్పి రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ఏకమైనప్పుడే రాజ్యాధికారం పొందుతామని ఆ సమయం ఇప్పుడు వచ్చిందని యుద్ధానికి సిద్ధంగా ఉండాలని కుర్చీలో కింద కాలు లాగా కాకుండా కుర్చీ పైన కూర్చోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు ఎమ్మె సంతోష్, ఉపాధ్యక్షులు రాధాకృష్ణ జిల్లా అధికార ప్రతినిధి భూస జంగన్న, కొందుర్గు మండల అధ్యక్షులు దర్గా వెంకటయ్య, చౌదరిగుడా మండల అధ్యక్షులు డి రాములు,కాశ యాదయ్య, జోసెఫ్, సురేష్ మరియు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ తొలితరం ఉద్యమకారుడు

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



ప్రజాస్ఫూర్తి ,షాద్నగర్: స్వాతంత్ర్య సమరయోధుడు, తొలితరం తెలంగాణ ఉద్యమకారుడు, బడుగు బలహీనవర్గాల స్ఫూర్తి ప్రదాత ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా షాద్నగర్ పట్టణంలో పద్మశాలి సంఘం, కాంగ్రెస్ పార్టీ, టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు.పట్టణంలోనికొండాలక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలుతో కలిసి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, బీజేపీ నేత అందే బాబయ్య, పట్టణ అధ్యక్షుడు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు వర్కల శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ జయలక్ష్మి కిషోర్, మురళీమోహన్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఖదీర్, మాజీ జడ్పీటీసీ వెంకట్ రాం రెడ్డి, ఇబ్రహీం శ్రీనివాస్ యాదవ్, చందులాల్, ముబారక్ అలీ ఖాన్, శ్రీశైలం గౌడ్, తుపాకుల శేఖర్, కత్తి చంద్రశేఖరప్ప, జంగారి రవి, సాయి కుమార్, మంగ అశోక్, శ్రీను నాయక్, నీరటి వాసు, మధువల యాదవ్, బీరప్ప, బాలగంగాధర్ తిలక్, పద్మశాలి సంఘం నేతలు, టీజేఏసీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

భైంసా లో ఉచిత వైద్య శిబిరం

ప్రజాస్ఫూర్తి,భైంసా :నిర్మల్ జిల్లా భైంసా పట్టణ కేంద్రంలోని ఏపీ నగర్ కాలనీలో ఆదివారం అరుష్ హాస్పిటల్ , ఐక్యత సేవ సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ నరేష్ బందేల్వార్ 100 మంది పిల్లలకు పరీక్షలు నిర్వహించి. వారికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ చింతపండు మహేష్ మాట్లాడుతూ. ఐక్య సేవా సమితి, అరుషి హాస్పిటల్ వారు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. వారి సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, వారికి శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లంక బాబు, సంకేట మహేష్, డాక్టర్ మోహన్, డాక్టర్ సాగర్, డాక్టర్ విజయ్, డాక్టర్ కపిల్ లతో పాటు తదితర నాయకులు ఐక్యత సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన

మాజీ ఎమ్మెల్యే గడ్డి గారి విఠల్ రెడ్డి



ప్రజా స్ఫూర్తి,భైంసా:నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని దొడర్నా 3 గ్రామానికి చెందిన జాదవ్ ఉత్తం కూతురు కొద్ది రోజుల క్రితం స్వర్గస్తులైనారు విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి,ఈరోజు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. మాజీ శాసనసభ్యులు వెంట కుబీర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోనే కళ్యాణ్, కుబీర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కందురోళ్ల సాయినాథ్,మాజీ జెడ్పీటీసీ చవాన్ శంకర్, నిర్మల్ జిల్లా డీసీసీ కార్యదర్శి సూది రాజన్న, మాజీ సర్పంచ్ విజయ్, మార్కెట్ డైరెక్టర్ రాజాసింగ్, బంక ఆనంద్, బాల ఆనంద్, డాక్టర్ పెంటాజీ, మోహన్, వసంత్, బాలు, ఉప సర్పంచ్ రాథోడ్ సాయినాథ్,మాజీ ఉప సర్పంచ్ జాదవ్ బాబు, కాంగ్రెస్ పార్టీ మండలం ఉప అధ్యక్షులు జాదవ్ ప్రకాష్, బాలు, అనిల్, రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బాపూజీ చేసిన పోరాటం మరువలేనిది

*** మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



ప్రజాస్ఫూర్తి,షాద్నగర్: కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు, ప్రజల హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం చిరస్మరణీయమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ దేవరి మల్లప్ప, కౌన్సిలర్లు జయలక్ష్మి కిషోర్, వసంత శ్రీనివాస్, శారద శేఖర్, ఎస్సీ శివ, మాజీ కౌన్సిలర్లు కానుగు అంతయ్య, జూపల్లి శంకర్, నందకిషోర్, చిన్న యాదగిరి, నాయకులు చీపిరి రవి యాదవ్, నందిగామ శ్రీనివాస్, మల్చలం భిక్షపతి, జంగరాజ్, రాఘవేందర్, మహమూద్, నవీన్, కొండ మల్లేష్, చెర్క శివ, పవన్ సింగ్, ప్రభాకర్ తదితరులు, పద్మశాలి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎ ఎస్పి క్రికెట్ అకాడమి ప్రారంభం



ప్రజాస్ఫూర్తి,సూర్యాపేట:క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు క్రికెట్ అకాడమీలు ఎంతగానో దోహదపడతాయని జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్యాది, 16 వ వార్డు కౌన్సిలర్ జహీర్ లు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఏ ఎస్ పిక్రికెట్ అకాడమీని వారు ప్రారంభించి మాట్లాడారు. క్రికెట్ శిక్షణతో క్రీడాకారులు పట్టణ, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించగలుగుతారని అన్నారు. కోచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉదయం, సాయంత్రం చిన్నారులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధరావత్ వీరన్న నాయక్, డి వెంకన్న, మారం వెంకట్ రెడ్డి, బద్రు నాయక్, ఉపేందర్, నాగరాజు తదితరులు ఉన్నారు.

ప్రజాస్వామ్యం పై దాడి

సర్ రద్దు చేయాలంటూ సిపిఐ ధర్నా



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి :సర్ పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల మంది ఓటర్లకు, తెలంగాణ వ్యాప్తంగా 92 లక్షల మందికి నోటీసులు ఇచ్చి,ఓట్లు గల్లంతు చేస్తున్నారని,దీనికి కారణమైన భారత ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ను తక్షణమే తొలగించాలని,సర్ ప్రక్రియను రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయ సారథి డిమాండ్ చేశారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఎదుట,సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాల్లో జరిగే ఎన్నికల్లో బిజెపిని గెలిపించేందుకు, ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా కలిసి, ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ద్వారా సర్ ప్రక్రియను తీసుకొచ్చి, ఓట్లను తొలగించడం సిగ్గుచేటు అన్నారు.రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కూడా తొలగించే కుట్ర చేయడం, ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం ఇలాంటి అనాలోచిత నిర్ణయం తీసుకోవడాన్ని ప్రజలంతా గమనిస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారథి రెడ్డి,పట్టణ సహాయ కార్యదర్శులు రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు కట్లోజు పాండురంగ చారి, నాయకులు వీరవల్లి రవి,నర్రా శ్రావణ్, భానోత్ లింగానాయక్, అజ్మీర వేణు,కేదాసు రమేష్,కూరాకుల పాల్,గారే రవిచంద్రబోస్,తండా శ్రీనాథ్,నిదిగొండ సత్యం,ఉస్మాన్, నీలం వెంకటేశ్వర్లు, గాదం శ్యాంప్రసాద్, తోట రమేష్, మల్లికార్జున్, మల్లయ్య, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



ప్రజాస్ఫూర్తి,భైంసా:నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని కల్లూర్ గ్రామంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బాపూజీ చేసిన పోరాటం, త్యాగాలు చిరస్మరణీయమన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. బాపూజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

*** ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి):కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను నేటితరం ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బాపూజీ 111వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు క్యాతం సతీష్‌కుమార్, ప్రధాన కార్యదర్శి భీమనాథుని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు భాగవతం బిక్షపతి,గోనె భాస్కర్,ప్రధాన కార్యదర్శి భీమనాథుని సత్యనారాయణ, స్టేట్ నాయకులు కాంబత్తుల ప్రభాకర్,ఎలుబాక సుజాత, మాచర్ల రాజేష్, శేలిమల రాజేందర్, అందె రమేష్, సామల నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

త్యాగాలే ఆదర్శం, స్ఫూర్తే మార్గదర్శం

తెలంగాణ పోరాట యోధుడికి ఘన నివాళి



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి:తెలంగాణ సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుడు, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా జరిగాయి.తెలంగాణ ప్రభుత్వం,బి.సి. వెల్ఫేర్ కమిషనర్ ఆదేశాల మేరకు,జిల్లా కలెక్టర్ అనుమతితో, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్ఓ,టి ఏ వి నాగరాజు, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ కోసం బాపూజీ చేసిన త్యాగాలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన చూపిన ధైర్యం,సాహసం,నేటి యువతకు ఆదర్శమని,ఆ స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సిహెచ్ సాయిశ్రీజ,వసతి గృహ సంక్షేమ అధికారులు,ఐ డి ఓ సి సిబ్బంది,జిల్లా అధికారులు,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పరిడ విల్లిన మెదక్ సంస్కృతి వైభోగం

*** 16 కళారూపాల తో ప్రపంచ పర్యాటక దినోత్సవ ర్యాలీ**

*** మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు**

ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లాలో ఆదివారం 4000 మంది తో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మెదక్ ఖిల్లా పై కలెక్టర్ ప్రతిమా సింగ్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,మెదక్ మున్సిపల్ చైర్పర్సన్ రాధిక భూపతి రాజులు జెండా ఊపి ప్రారంభించారు ప్రారంభించారు. మెదక్ ఖిల్లా సందర్శనార్థం టికెట్ కౌంటర్ ను ప్రారంభించారు. మెదక్ ఖిల్లా నుంచి వెస్లీ కళాశాల వరకు భారీ ఎత్తున ర్యాలీ కొనసాగింది.ఈ ర్యాలీలో డప్పు, డోలు, తంబుర,చిందు,భాగవత,బోనాలు,బతుకమ్మ, గిరిజన లంబాడి, గీతా కార్మికులు ,కరాటే , ఎన్సిసి విద్యార్థులు ,ఒగ్గు తదితర తదితర కళాకారులు వారి వేషధారణలో పాల్గొన్నారు. అనంతరం వెస్లీ కళాశాలలో పర్యాటక రంగ ఏవీ నీ వీక్షించారు. శాంతి సందేశానికి సూచికగా ఎంపీ,కలెక్టర్,అదనపు ఎస్పీ , మున్సిపల్ ఛైర్పర్సన్ తెల్లటి పావురాలను ఎగురవేసి, మెదక్ పర్యాటక రంగా అధికారిక వెబ్ సైట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.. ప్రపంచానికి అన్నం పెట్టిన చరిత్ర మెతుకు సీమ మెదక్ అన్నారు. రాష్ట్రస్థాయిలో పర్యాటక రంగంలో మొదటి బహుమతి పొందిన కలెక్టర్ ప్రతిమా సింగ్ ను అభినందించారు. మోదీ నాయకత్వంలో భారతదేశంలో పర్యాటక రంగం చాలా అభివృద్ధి సాధించిందని ప్రపంచంలో ఉన్న 175 దేశాలు భారతదేశానికి పర్యాటక సంస్థలను సందర్శిస్తున్నారని అన్నారు. భారత్ టూరిజం లో చాలా ముందుకెళ్తుందని తెలిపారు. నర్సాపూర్ అడవుల అందాలను సినీ పరిశ్రమ కూడా గుర్తించిందన్నారు. పర్యాటక అభివృద్ధితో హోటళ్లు, టూరిస్ట్ గైడ్లు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ప్రపంచ చిత్రపటం లో టూరిజం ర్యాంకింగ్ విషయంలో భారతదేశం 69వ స్థానంలో ఉండేదని, నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక టూరిజం విషయంలో. 69 నుంచి 39 వ స్థానానికి ఎదిగిందన్నారు.ప్రపంచ పర్యాటక పటంలో భారత్ స్థానం మెరుగుపడుతోందని వివరించారు. మెదక్ పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా దేశవ్యాప్తంగా ప్రచారం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ స్థానిక భాష నేర్చుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మన ప్రాంతంలో పుట్టిన మనమే మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. కలెక్టర్ కలలు కంటున్న టూరిజం సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.మన ఊరు.. మన ప్రాంతం.. మనమే రక్షించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో చాలా చారిత్రక వారసత్వ, సాంస్కృతిక సంపద, కలిగి ఉందని, దానిని భావితరాల కు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిది అన్నారు. పర్యాటక సర్క్యూట్ గా చేసేందుకు 14 ప్రదేశాలను గుర్తించామన్నారు. మెదక్ జిల్లా పర్యాటక ప్రదేశాలను ప్రపంచ స్థాయి గుర్తింపు తేవడమే ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జిల్లాలో టూరిజం అభివృద్ధి చెందితే స్థానిక ప్రజలకే ఉద్యోగ ఉపాధి మార్గాలు లభిస్తాయని తెలిపారు. జిల్లా అదనపు ఎస్పి విక్రమ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ .. జిల్లా చారిత్రక ప్రదేశాలను, వారసత్వ సంపదను భవిష్యత్ తరాల కోసం కాపాడుకోవాలన్నారు. మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక భూపతి రాజు మాట్లాడుతూ.. మెదక్ జిల్లాలో అనేక వారసత్వ సంపదను కలిగి ఉండడం జిల్లా ప్రజల అదృష్టం అన్నారు. వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చి మెదక్ ను సందర్శించేలా ప్రజల సహకరించాలన్నారు. ఈ సందర్భంగా పర్యాటక రంగంపై చదివిన కవిత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం పర్యాటక దినోత్సవం సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మేమంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ అంబాదాస్ రాజేశ్వర్, జెడ్పి సీఈవో, జిల్లా టూరిజం అధికారి ఎల్లయ్య, మెదక్ ఆర్డీవో రమాదేవి, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, స్పోర్ట్స్ ఆఫీసర్ రమేష్, మెదక్ మున్సిపల్ కమిషనర్ నవీన్, మెదక్ తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కళాకారుడు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల కమిషనర్ దిష్టిబొమ్మ దగ్ధం



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి:దేశంలో ఓటు హక్కు ప్రక్రియను నాశనం చేస్తున్న కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నల్గొండ లోని క్లాక్ టవర్ సెంటర్లో జ్ఞానేశ్వర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ కేంద్రంలోని మోదీ ప్రభుత్వ చెప్పు చేతుల్లో ఉంటూ ఓటు హక్కును భ్రష్టు పట్టిస్తున్నాడని విమర్శించారు.ఎన్నికల కమిషనర్ గా ఆయనను వెంటనే రాజీనామా చేయాలని లేని పక్షంలో తొలగించాలని డిమాండ్ చేశారు.ఓటమి భయంతోనే దేశంలో బిజెపి ప్రభుత్వం ఓట్ల చోరీ చేస్తుందని విమర్శించారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ రాజీనామా చేయకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఇన్చార్జ్ శ్యామ్ చరణ్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర గౌతమి, జిల్లా ఉపాధ్యక్షుడు కోర్ర రామ్ సింగ్, యువజన కాంగ్రెస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కార్పొరేటర్ మామిడి కార్తీక్, కంచర్ల ఆనంద్ రెడ్డి, కె.వి.ఆర్ సతీష్, పవన్, రఘు మా రెడ్డి ,అజార్, రాము యాదవ్, భానుచందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు ఆదర్శనీయం

*** జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**



ప్రజాస్ఫూర్తి, మెదక్ జిల్లా: తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక సమానత్వం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పుష్పమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూకొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని,సమాజంలోని అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.కలెక్టర్ కార్యాలయంలో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్ కొండ లక్ష్మణ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొండ లక్ష్మణ్ బాపు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.ఈ కార్యక్రమంలో బి సి సంక్షేమ శాఖ అధికారులు, కుల సంఘాల నాయకులు, క్యాంప్ ఆఫీస్ స్టాఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శంగా నిలిచిన మూడు తరాల ఆత్మీయ సమ్మేళనం

*** తరాలు మారినా తరగని అనురాగం,ఆప్యాయత**



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:ఒకటి రెండు కుటుంబాలు కూడా కలిసి ఉండలేక చిన్నభిన్నమవుతున్న నేటి ఆధునిక కాలంలో,ఆ కుటుంబం మాత్రం సమాజానికి ఒక గొప్ప ఆదర్శంగా నిలిచింది. తరాలు మారినా తమ మధ్య ఉన్న ఆప్యాయత,అనురాగం చెక్కుచెదరలేదని నిరూపించింది. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన విలాసాగరం వీరమల్లు కనకవ్వల కుటుంబ సభ్యులు ఆదివారం నాడు మూడు తరాల పిల్లలతో కలిసి ఘనంగా ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. నిత్యం కుటుంబ బాధ్యతలతో, ఉద్యోగాలతో బిజీగా ఉండే సమయాల్లో ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుటుంబంలోని దాదాపు 150మంది సభ్యులు ఒకే చోటికి చేరుకుని సుందరగిరి శ్రీరేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు.భవిష్యత్తులో కూడా ఇలాగే అందరం కలిసి సంతోషంగా ఉండేలా ఆశీర్వదించు తల్లి అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి తాటి వనంలో ఏర్పాటు చేసిన వనభోజనాల్లో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.మూడు తరాల పిల్లలు,పెద్దలు ఒకే దగ్గర చేరి సహపంక్తి భోజనాలు చేస్తూ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సంతోషంలోనే కాకుండా, ఎలాంటి ఆపదవచ్చినా తామంతా ఒక్కటేనంటూ తమ ఐక్యతను చాటారు.రోజంతా ఆటపాటలు,ముచ్చట్లతో సాగిన ఈ వనభోజనాల కార్యక్రమం స్థానికంగా అందరినీ ఆకట్టుకోవడమే కాకుండా,నేటి తరానికి ఉమ్మడి కుటుంబాల ప్రాముఖ్యతను చాటిచెబుతూ ఆదర్శంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో విలాసాగరం రామకృష్ణయ్య, బొందయ్య,నరసయ్య, నారాయణ,తిరుపతి, చిలుకవ్వ, లక్ష్మి,విలాసాగరం అంజయ్య,మురళీ మోహన్,గిరిధర్,విక్రం,రవీందర్,శ్రీధర్,శ్రీనివాస్,సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి:తెలంగాణ ప్రజల హక్కుల కోసం,సామాజిక న్యాయం కోసం,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు వంగర మల్లేశం తెలిపారు.ఆదివారం చిగురుమామిడి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు వంగర మల్లేశం ఆధ్వర్యంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మంచికట్ల కనకయ్య,ఉపాధ్యక్షుడు ఎన్నం వెంకటేశ్వర్లు,బైరీ శ్రీనివాస్,గజ్జెల రాములు, కూరపాటి కిషోర్, కూరపాటి దిలీప్,మెరుగు రాజేశం,ఇతరులు పాల్గొనారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘనంగా నివాళులు



ప్రజాస్ఫూర్తి ,నల్లగొండ. :తొలి దశ తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలేసిన కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా, నల్లగొండ మేయర్ బుర్రి చైతన్యశ్రీనివాసరెడ్డి తో కలిసి నల్లగొండ జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ రోడ్డులోని బాపూజీ విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. నివాళులర్పించిన వారిలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కార్పొరేటర్ పున్న గణేష్, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, పద్మశాలి జిల్లా సంఘం కార్యవర్గ సభ్యులు మిర్యాల వెంకటేశం,పెండ్యం ధనంజయ,రాపోలు దత్త గణేష్, జిల్లా బిక్షం, వనం చంద్రశేఖర్, మూడవేను, తదితరులు పాల్గొన్నారు

క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపిన దాతలు



మహబూబాబాద్, ప్రజాస్ఫూర్తి :జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడల్లో పాల్గొంటున్న మహబూబాబాద్ జోన్ క్రీడాకారులకు దాతలు అండగా నిలిచి,స్ఫూర్తిని నింపారు.మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోతు జ్యోతి రమేష్,స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆకుల శ్రీకాంత్,పున్నం వెంకన్న,గోరుగంటి సురేష్,బేతమళ్ళ ఝాన్సీ బిక్షపతిల సహకారంతో ఆశ్రమ ఉన్నత పాఠశాల, మహబూబాబాద్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 120 మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్ పర్సన్ జ్యోతి రమేష్ మాట్లాడుతూ, క్రీడాకారులు క్రీడల్లో రాణించి, మహబూబాబాద్ కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో ఉన్న రిజర్వేషన్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు రామసహాయం శ్రీధర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బాబు,ప్రవీణ్ రెడ్డి, జోనల్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు అంబాల శివ,గాడిపెల్లి చరణ్ రాజ్,వ్యాయామ ఉపాధ్యాయులు శంకర్,పుష్పలీల,రాజకుమారి,ఆవారి శీను తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన తెలంగాణ గిరిజన శక్తి హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు



గరిడేపల్లి,ప్రజాస్ఫూర్తి:సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌ని కలెక్టరేట్‌లో తెలంగాణ గిరిజన శక్తి హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షులు గుగులోతు అంజి నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గరిడేపల్లి మండలం, కల్మలచెరువు గ్రామంలోని ప్రభుత్వ పశు వైద్యశాలలో చాలా కాలంగా డాక్టర్ లేకపోవడంతో రైతులు, పశుపోషకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే శాశ్వత పశువైద్యాధికారిని నియమించి, ఆసుపత్రిలో మందులు మరియు సౌకర్యాలు కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిశీలించి, వీలైనంత త్వరగా డాక్టర్‌ను నియమిస్తామని హామీ ఇచ్చారని అంజి నాయక్ తెలిపారు

బాపూజీ సేవలు చిరస్మరణీయం



భూపాలపల్లి, (ప్రజా స్ఫూర్తి): ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజా సేవ, సామాజిక న్యాయానికి అంకితమైన మహోన్నత వ్యక్తి అని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. బాపూజీ జయంతిని పురస్కరించుకుని ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో బాపూజీ చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్‌కుమార్, ఆర్ఐ రత్నం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రూ.6.31899 కు గణనాథుడి లడ్డూను దక్కించుకున్న

*** ఉప సర్పంచ్ల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు మల్కాయ్ గారి గోవర్ధన్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి,షాద్నగర్: షాద్నగర్ పట్టణంలో స్వామి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో 2025 సంవత్సరంలో ఆరు లక్షల ఇరవై ఒక్క వేలు, 2026 సంవత్సరంలో రూ.6.31899 రూపాయలకు వరుసగా గత రెండు సంవత్సరాల నుండి శేరిగూడ ఉపసర్పంచ్ మధురాపురం గ్రామానికి చెందిన ఎంజీఆర్ రియల్ ఎస్టేట్ అధినేత మల్కాయ గారి గోవర్ధన్ రెడ్డి స్వామియందు ఎంతో భక్తి శ్రద్ధలతో అచంచలమైన విశ్వాసంతో స్వామివారిని నమ్మినవారికి ఆ గణనాథుని కృపా కటాక్షాలు ఉంటాయని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తను ఈ లడ్డు ప్రసాదం పొందడాన్ని నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామ సమస్యలపైమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి వినతి



గరిడేపల్లి, ప్రజాస్ఫూర్తి.: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డికి గరిడేపల్లి గ్రామ ప్రజల తరపున యూత్ గరిడేపల్లి గ్రామ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు, జై భీమ్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ మన ప్రియతమ మంత్రి ఎన్నో వేల కోట్లతో హుజూర్నగర్ నియోజకవర్గంలో అటు సంక్షేమమును, ఇటు అభివృద్ధిలో కూడా ముందుకు వెళ్తున్నారని, దానికి ప్రజా సంఘాల తరపున వారిని అభినందిస్తున్నామని, కానీ గ్రామాలలో అంతర్గతంగా ఉన్న సమస్యలను కూడా పరిష్కరించాలని, మంత్రి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతూ ప్రధానంగా గరిడేపల్లి మండల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న నూతన బస్టాండ్ పునఃనిర్మించి ఇప్పుడు ఉన్న పోలీస్ స్టేషన్ ప్రాంతంలో నూతన బస్టాండ్ ను అత్యాధునిక వసతులతో ఏర్పాటు చేయాలని అలాగే బస్టాండ్ స్థలంలో నూతన పోలీస్ స్టేషన్ ని నిర్మాణం చేస్తే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని, అలాగే గరిడేపల్లి గ్రామంలో గ్రంథాలయం కూడా లేదు అని, గ్రంథాలయం నిర్మాణానికి శాంక్షన్ వచ్చినా కూడా ఇంతవరకు టెండర్ నిర్మాణం పూర్తి కాకపోవడం చాలా బాధాకరమన్నారు.ఇట్టి కార్యక్రమంలో జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, బచ్చలకూరి నాగార్జున, వట్టెపు మధు, మచ్చ విష్ణు, మచ్చ ఆదాం, ఆలంపల్లి శేఖర్, కొత్తపల్లి పవన్ మొదలైన వారు పాల్గొన్నారు.

జేరిపోతుల శ్రీనివాస్ కు అంబేద్కర్ నేషనల్ అవార్డు

నేషనల్ అవార్డు రావడం పట్ల పలువురి హర్షం



చిగురుమామిడి,ప్రజాస్ఫూర్తి:మండలంలోని ఉల్లంపల్లి గ్రామానికి చెందిన డా.అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జేరిపోతుల శ్రీనివాస్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకి ఎంపిక అయ్యారు.ఈ మేరకు ఆదివారం హైదరాబాదులోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ అవార్డు ఎంపిక పత్రాన్ని శ్రీనివాస్ కు అందజేశారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ శ్రీనివాస్ గత రెండు దశాబ్దాలుగా అంబేద్కర్ యువజన సంఘంలో పనిచేస్తూ అంబేద్కర్ సిద్ధాంతాన్ని అవగాహన కల్పించాలని, దళిత బహుజన ప్రజల అభివృద్ధి కోసం, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టాడని కొనియాడారు. నవంబర్ 15న ఢిల్లీలో జరిగే బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ సదస్సు సందర్భంగా శ్రీనివాస్ కు ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపారు.కాగా తనకు అవార్డు రావడంతో హర్షం వ్యక్తం చేస్తూ,అంబేద్కర్ భావజాలాన్ని మరింత వ్యాప్తి చేస్తానని శ్రీనివాస్ తెలిపారు. తనకు అవార్డు రావడం కోసం సహకరించిన బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముక్కెర సంపత్ కుమార్ కు, జాతీయ కార్యాలయ కార్యదర్శి హెచ్. విష్ణు కు,రాష్ట్ర కార్యదర్శి కనుకుంట్ల విజయకుమార్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక యువజన కాంగ్రెస్

*** గ్రామస్థాయిలో యువజన కాంగ్రెస్ ను పటిష్టం చేయాలి.**

*** యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి.**



నల్లగొండ, ప్రజాస్ఫూర్తి:కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ వెన్నెముక లాంటిదని, ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తుందని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి అన్నారు. ఆదివారం నల్లగొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన యువజన కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ను గ్రామస్థాయిలో పటిష్టం చేయడానికి పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ అమలు చేసే సంక్షేమ పథకాలు అన్నిటిని అర్హులైన వారికి చేరే విధంగా చూడాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. పార్టీలో నిబద్ధతతో పనిచేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని స్పష్టం చేశారు.నియోజకవర్గ, మండల కమిటీలో ఉంటూ పార్టీ కార్యక్రమాలలో పాల్గొనని వారిని తొలగించి వారి స్థానంలో కొత్త వారికి అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. సర్ కార్యక్రమంలో ప్రతి యువజన కాంగ్రెస్ కార్యకర్త భాగస్వాములై అర్హులైన ఓట్లు తొలగించకుండా చూడాలన్నారు. ఎక్కడైనా అరులైన ఓట్లు తొలగిస్తే తిరిగి వాటిని చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న నల్లగొండఖమ్మం వరంగల్ గ్రాడ్యుయేట్ ఎన్నికలు, ఖైరతాబాద్ ఉప ఎన్నికలలో యువజన కాంగ్రెస్ సత్తా చాటాల అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎవరిని నియమించిన వారి గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబంధించి ఓటు నమోదులో చురుకుగా పాల్గొనాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా ఇంచార్జ్ గుర్రం శ్యామ్ చరణ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు కోర్ర రామ్ సింగ్ లు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చురుకుగా పని చేస్తేనే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఇప్పటికైనా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ ఏ కార్యక్రమం ఇచ్చిన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోర్ర గౌతమి, నల్లగొండ నియోజకవర్గ ఇన్చార్జి, కార్పొరేటర్ మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, మండల అధ్యక్షుడు కె.వి.ఆర్ సతీష్, నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు రఘునాథ్ రెడ్డి, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షుడు అజార్, మునుగోడు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బనబోయిన రామకృష్ణ యాదవ్, నాగార్జున సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు మర్రెడ్డి భానుచందర్ రెడ్డి, కంచర్ల ఆనంద్ రెడ్డి ,పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి బిఆర్ఎస్ గ్రామ శాఖ కన్వీనర్గా

కాశబోయిన రాజు యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నిక



చిగురుమామిడి, ప్రజాస్ఫూర్తి: హుస్నాబాద్ నియోజకవర్గ మాజీఎమ్మెల్యే పోడితల సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం చిగురుమామిడి గ్రామ శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు.ఈ సమావేశానికి జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరై పార్టీ బలోపేతం, భవిష్యత్తు కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.చిగురుమామిడి గ్రామ శాఖ నూతన కన్వీనర్గా కాశబోయిన రాజు యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా నూతన కన్వీనర్‌ను పార్టీ నాయకులు,కార్యకర్తలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.తనపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు,పార్టీ మండల నాయకత్వానికి రాజు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువన్యాయవాది,మండల ప్రచార కార్యదర్శి బెజ్జంకి రాంబాబు,వార్డు మెంబర్లు పెనుకుల శ్రీనివాస్,నాగేళ్లి హరీష్,మాజీ రైతుబంధు సభ్యులు పెనుకుల తిరుపతి, మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా,పార్టీ ప్రముఖులు చెరుకు సంజీవ్,బురుగు శ్రీకాంత్, బండారుపల్లి చంద్రం, పోటు సుధీర్, పోగాకుల శ్రీకాంత్, తాళ్లపల్లి అరవింద్,పెనుకుల శ్రీనివాస్, గొరై శ్రీధర్, పెనుగుల సూర్య కిరణ్, గుడుగుల ఆంజనేయులు, సూర్య ప్రకాష్, సురేష్ తదితర బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కోటిలింగాల ప్రతిష్ఠాపనకు కల్లెం నుంచి పార్థివ లింగాల సమర్పణ

*** స్వయంభు శంభూ లింగేశ్వర స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో మహిళల పార్థివ లింగార్చన.**



లింగాల ఘణపురం/జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని లింగాల ఘణపురం మండలం కల్లెం గ్రామంలోని స్వయంభు శంభూ లింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తిశ్రద్ధలతో పార్థివ శివలింగాల తయారీ, పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. బాసర క్షేత్రంలో చేపట్టబోయే కోటి పార్థివ శివ లింగాల ప్రతిష్ఠాపనలో భాగంగా గ్రామం లోని మహిళా భక్తులు పార్థివ లింగాల ను తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజలు చేయించిన పార్థివ లింగాలను బాసర నుంచి వచ్చిన బ్రాహ్మణుడికి సమర్పిం చారు. భక్తురాలు జిల్లెల్ల శ్రీవాణి ప్రోత్సా హంతో గ్రామంలో ఈ కార్యక్రమాన్ని ది గ్విజయంగా నిర్వహించారు.పార్థివ లిం గార్చనకు పసుపు,కుంకుమ,అక్షింతలు,విభూతి,గంధం, పూలు, బిల్వదళాలు, దీపారాధన సామాగ్రి, వత్తులు, అగరబత్తి, కర్పూరం, పంచామృతం, పూజా జలం, కొబ్బరికాయ, నైవేద్యానికి పండ్లు తదితర పూజా సామాగ్రిని సిద్ధం చేసుకున్నారు. పూజ అనంతరం పార్థివ లిం గాలను బాసర బ్రాహ్మణుడికి సమర్పిం చి,బాసర క్షేత్రంలోని గోదావరి తీరంలో ద్వాదశ జ్యోతిర్లింగ మందిరం ఈశాన్య దిశలో ఏర్పాటు చేస్తున్న కోటి పార్థివ లింగాల స్తూపంలో తమ లింగాలను ప్రతిష్ఠించాలని కోరారు. ఈ సందర్భంగా బాసర నుంచి వచ్చిన పురోహితులు మాట్లాడుతూ ఇప్పటికే సుమారు 90 లక్షల పార్థివ శివలింగాలు తమకు చేరా యని, కల్లెం గ్రామం నుంచి భక్తులు సమర్పిస్తున్న పార్థివ లింగాలు కూడా కోటి లింగాల ప్రతిష్ఠాపనలో భాగం కా నున్నాయని తెలిపారు. భక్తుల సేవాభా వానికి సంతోషం వ్యక్తం చేస్తూ, పరమే శ్వరుని ఆశీస్సులు అందరిపై ఎల్లప్పు డూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో ఆలయ అర్చకులు గ్రామానికి చెందిన మహిళా భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం



ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలంలోని కారుకొండ రామవరం బౌద్ధ గుహల వద్ద జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ మార్గదర్శకత్వంలో జిల్లా పర్యాటక నోడల్ అధికారి బి.అనూష ఆధ్వర్యంలోనిర్వహించిన కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్), డీఆర్డీఓ ఎం. విద్యా చందన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కారుకొండ రామవరం సర్పంచ్, వార్డు సభ్యులతో పాటు లక్ష్మీదేవిపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధ్యతాయుతమైన పర్యాటకం, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ,సుస్థిర పర్యాటకం ప్రాధాన్యతను ప్రధానంగా వివరించారు. కారుకొండ రామవరం బౌద్ధ గుహలు మరియు అక్కడి బౌద్ధ సాంస్కృతిక నిర్మాణాల చారిత్రక ప్రాధాన్యత, వాటి పరిరక్షణ ఆవశ్యకతపై బుద్ధిస్ట్ సొసైటీ సభ్యులు అవగాహన కల్పించారు. పర్యాటక ప్రాంతాలను పరిశుభ్రంగా, పర్యావరణహితంగా ఉంచడంలో విద్యార్థులు మరియు యువత భాగస్వామ్యం కీలకమని ఈ సందర్భంగా వివరించారు.

త్యాగాలే ఆదర్శం, స్ఫూర్తే మార్గదర్శం

తెలంగాణ పోరాట యోధుడికి ఘన నివాళి



మహబూబాబాద్,ప్రజాస్ఫూర్తి:తెలంగాణ సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుడు, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా జరిగాయి.తెలంగాణ ప్రభుత్వం,బి.సి. వెల్ఫేర్ కమిషనర్ ఆదేశాల మేరకు,జిల్లా కలెక్టర్ అనుమతితో, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఐ డి ఓ సి కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డిఆర్ఓ,టి ఏ వి నాగరాజు, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న, ప్రధాన కార్యదర్శి పెండ్యం రమేష్, ఉపాధ్యక్షులు చలమల్ల నారాయణ, జిల్లా యువజన సంఘం అధ్యక్షులు దొంత పురుషోత్తం, పాత్రికేయుల సంఘం జిల్లా అధ్యక్షులు కొండబత్తుల రవికుమార్, కామిని కుమారస్వామి, దాసరి నరేందర్, ఉప ప్రధాన కార్యదర్శి వేముల రవీందర్,మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సిహెచ్ సాయిశ్రీజ,వసతి గృహ సంక్షేమ అధికారులు,ఐ డి ఓ సి సిబ్బంది,జిల్లా అధికారులు,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల కార్పస్ పండు ఏర్పాటు చేయాలి

రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి



ప్రజాస్ఫూర్తి , కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా మహాసభ పాల్వంచ పెద్దమ్మ తల్లి గుడి వద్ద అంబిక ఫంక్షన్ హాల్ లో పాల్వంచ మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు పాతూరు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెడ్డి సంఘం అధ్యక్షులు బద్దుల వెంకటేశ్వర రెడ్డి పాల్గొని ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని రెడ్డి సంఘాలను ఐక్యం చేసి ఒకే గూటికి తీసుకురావడం జరిగిందని , రాష్ట్రంలో రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిరుపేద రెడ్ల సంక్షేమం కోసం వెయ్యి కోట్ల కార్పస్ పండ్ ఏర్పాటు చేయాలని నిరుపేద రెడ్ల కుటుంబాల్లో ఉన్న విద్యార్థులకు , నిరుద్యోగులకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని నిరుపేద రెడ్ల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి స్థలాలు, పెన్షన్లు ఇతర సంక్షేమ పథకాలు అందించాలని ఆయన అన్నారు. అనంతరం జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా జమ్మల సీతారామ రెడ్డి, జనరల్ సెక్రెటరీగా యరమల శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా కల్లెం వెంకటరెడ్డి తో పాటు మరో 59 మందిని ఆఫీస్ బేరర్స్ ను కార్యవర్గ సభ్యులుగా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలను కలుపుతూ నాయకత్వ బాధ్యతలు తో కూడిన కమిటీని వేశారు. ఈ కార్యక్రమాలు జిల్లాలోని వివిధ మండలాల రెడ్డి సంఘ నాయకులు , సభ్యులు పాల్గొన్నారు .



కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు, స్ఫూర్తి చిరస్మరణీయం : జిల్లా కలెక్టర్ అంకిత్

ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం:ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమకారుడిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా ప్రజా జీవితంలో విశిష్ట సేవలు అందించారని, ఆయన త్యాగాలు, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఆదివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి.విజయలక్ష్మి , వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, బీసీ సంఘ నాయకులు చిప్పా శ్రీనివాస్, ఇమ్మడి ఉదయ్ కుమార్, మోత్కూరి ధర్మారావు, బి.సత్యనారాయణ, గమలాపురం సత్యనారాయణ, కొదుమూరు సత్యనారాయణ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాంధీ పార్క్లో కాంగ్రెస్ సేవాదళ్ జెండా ఆవిష్కరణ

భువనగిరి, ప్రజాస్ఫూర్తి:పట్టణంలోని గాంధీ పార్క్లో కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, మహాత్మా గాంధీజీ ఆశయాలు, సేవాదళ్ సేవా స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో కార్యక్రమాన్నినిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు షేక్ వాజీద్, పీసీసీ జనరల్ సెక్రటరీ పోత్నుక్ ప్రమోద్ కుమార్, పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జయంగీర్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర నాయకులు దరిపల్లి ప్రవీణ్ కుమార్, 34వ వార్డు కౌన్సిలర్ సరిగడ అమరేందర్ రెడ్డి,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సుబ్బారి



శ్రీనివాస్, కాంగ్రెస్ సేవాదళ్ మాజీ అధ్యక్షులు సామల రవీందర్, కాంగ్రెస్ సేవాదళ్ పట్టణ నాయకులు ఆడెపు రాజేశ్వర్, కాంగ్రెస్ సేవాదళ్ సెక్రటరీ డాకూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ నజీర్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎండీ రఫీయుద్దీన్ గోరే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడెల్లి రమేష్, కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు అంకం రాజు, బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఉప్పునూతల రాజా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు క్రమశిక్షణ, సేవా భావంతో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు సేవాదళ్ కార్యకర్తలు ముందుండాలని సూచించారు.భువనగిరి నుంచి కాంగ్రెస్ సేవాదళ్ కార్యకలాపాలను మరింత విస్తృతం చేస్తూ, యువతను మరియు ప్రజలను సేవా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

ఘనంగా ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలు



వలిగొండ, ప్రజాస్ఫూర్తి:మండల కేంద్రంలో ఆదివారం దొంత శ్యాంసుందర్ షాప్ వద్ద ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను పద్మశాలి సంఘం మరియు చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన చేనేత రంగానికి, పద్మశాలి సమాజానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు, చేనేత సహకార సంఘం అధ్యక్షులు దొంత శ్యాంసుందర్, పద్మశాలి సంఘం కోశాధికారి నామాల జగన్మోహన్, డైరెక్టర్ విష్ణేష్, చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు జల్ల నరహరి, డైరెక్టర్ తవుటం రమేష్, గుంటి రవీందర్, మిరియాల శేఖర్ పద్మశాలి కుల పెద్దలు బడుగు సత్యనారాయణ, దొంత శంకరయ్య, ఐటిపాముల కుమార్, ఐటిపాముల ప్రభాకర్, గంజి ఉపేందర్, దొంత స్వామి, పాపని లక్ష్మయ్య, పాపని రాజు, కూరపాటి నవీన్, పారుపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన సేవలు మరువలేనివి

జిల్లా ఇంచార్జి కలెక్టర్ భాస్కర్ రావు



భువనగిరి, ప్రజాస్ఫూర్తి:కలేక్టరేట్ సమావేశ మందిరంలో ఆదివారం జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి,జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమాధికారి సుబ్బారెడ్డి , జిల్లా అధికారులు,వివిధ సంఘాల నాయకులు,కలెక్టరేట్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోరిన మహానేత కొండా లక్ష్మణ్ బాపూజీ

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి: కొండా లక్ష్మణ్ బాపూజీ ఏ ఒక్క వర్గానికి చెందిన నేత కాదని, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోరిన మహానేత అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. ఉద్యమ వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతిని పురస్కరించుకొని కొంపల్లిలోని ఏఎంఆర్ గార్డెన్స్ లో కొంపల్లి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమం వేడుకకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ మలిదశ ఉద్యమానికి బలమైన పునాది వేసిన ఉద్యమ వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పద్మశాలి సంఘం కొంపల్లి శాఖ చైర్మన్ మామిడాల ఉమాశంకర్, ప్రెసిడెంట్ గోలి ప్రవీణ్, వైస్ ప్రెసిడెంట్ కె.మల్లికార్జున రావు, ఎస్.వెంకటేష్ నేత, కార్యదర్శి కె.శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు భోగా నరేందర్, పి.రాకేష్, వి. రాజేందర్, కోశాధికారి కొండా కరుణాకర్, మాజీ కౌన్సిలర్లు డప్పు కిరణ్, రవీందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

త్రాగునీటి సరఫరా సమస్యను పరిష్కరిస్తాం

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి:కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ 2 తో పాటు పలు కాలనీలకు చెందిన ప్రజలు చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి త్రాగునీటి సరఫరా సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ త్రాగునీటి సరఫరాలో ఎదురవుతున్న సమస్యల్లో ప్రధాన సమస్య అయిన లో ప్రెషర్ తో త్రాగునీటి సరఫరా సమస్యను పరిష్కరించడంతోపాటు ఎత్తు ప్రాంతాలలో ఉండే కాలనీలకు త్రాగునీటిని సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తిచేసి త్రాగునీటి సరఫరా సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ఆయా కాలనీల వాసులు, అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ లక్ష్యం

- డిపిఎం వెంకటేశం



అందోలు, ప్రజాస్ఫూర్తి :మహిళా సంఘాల్లో ఉన్న నిరక్షరాస్యులైన పయోజన మహిళలను అక్షరాస్యులుగా మార్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేకంగా ఉల్లాస్ (అండర్ స్టాండింగ్ లైఫ్ లాంగ్ లెర్నింగ్ ఫర్ అన్ ఇన్ సొసైటీ) పథకాన్ని అమలులోకి తెచ్చిందని డిపిఎం వెంకటేశం అన్నారు. ఆదివారం ఆందోలు మండల పరిధిలోని కన్ సాన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళా సంఘ సభ్యులకు ఉల్లాస్ పరీక్షను నిర్వహించారు. 160 మంది మహిళ సంఘ సభ్యులు ఈ పరీక్షను వ్రాశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న ప్రతీ మహిళా అక్షర జ్ఞానం కలిగి ఉండాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందన్నారు.మహిళలందరికీ చదవడం, రాయడం నేర్పించాలనే ఉల్లాస్ పథకం ఉద్దేశం. వయోజన మహిళలకు చదవడం, రాయడం నేర్పించడమే కాకుండా మధ్యలో బడి మానేసిన వారిని సైతం గుర్తించి వారిని నేరుగా ఓపెన్ టెన్త్, వారికి ఆసక్తి ఉంటే ఓపెన్ డిగ్రీ చదివిస్తారని తెలిపారు.ఆ తర్వాత వారికి స్కిల్ డెవలప్మెంట్, టెక్నికల్ కోర్సులు నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పిస్తారన్నారు.తల్లి చదవడం ద్వారా ఆ కుటుంబంలో వెలుగు నిండుతుందన్నారు . చదువు విలువ తెలిసి కుటుంబమంతా అక్షరాస్యులు ఉంటే ఆ కుటుంబాల ద్వారా గ్రామం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో పయనించేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత, ఏపిఎం దేవేందర్, సిసి సతీష్, వివోఏలు ఆంజనేయులు, రేణుక తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరం

*** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్**



కుత్బుల్లాపూర్, ప్రజాస్ఫూర్తి : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిఅన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో పలువురు పేద ప్రజలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వారు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం మంజూరు చేయించారు. ఆదివారం బాచుపల్లికాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనేగా మణెమ్మ కి రూ.18500లు,పి. ప్రభావతి కి రూ 35000లు,జంపాల సరోజ కి రూ 200000 లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ఫండ్ఎల్ఓసి మంజూరి పత్రాలు (చెక్కులను) అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోయిని వెంకటేష్, శ్రీధర్ వర్మ, కొలన్ యుద్ధం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



ప్రజాస్ఫూర్తి , జన్నారం:జన్నారం మండల పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు చేటిపెల్లి గంగయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని భక్త మార్కండేయ శివాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఇటివల జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, విదేశీ విద్య విధానం అధ్యయనం చేయడానికి వియత్నాం దేశానికి ఎంపికైన అక్క పెల్లి కూడా ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు అంకం కరుణ , నిర్మల్ జిల్లాలో ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డ్ అందుకున్న టి.జి. ఆర్.జె.సి నచ్చన్ ఎల్లాపూర్ ప్రిన్సిపల్ చెటిపెల్లి శకుంతల లను మండల పద్మశాలిసంఘంఆధ్వర్యంలోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామ సర్పంచ్ వాసాల నరేష్, చెటుపల్లి సత్యం,పోతు సతన్న , అయ్యోరు వీరయ్య,సాంబారి అంజన్న ,వాసాల శ్రీనివాస్ , లసెట్టి రాజన్న ,వాసాల రాజేశం, చెటుపల్లి లచ్చన్న, ధోమల భాస్కర్,సాట్ల తిరుపతి, వాసాల మహేష్ , అంకం మహేష్, చెటుపల్లి రవి,చెటుపల్లి రాజమౌళి, పోతు తిరుపతి, పెరుగు శంకరయ్య, రాజలింగు, అనుమండ్ల శ్రీనివాస్, తదితరులుపాల్గొన్నారు.

ఉల్లాస్" పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన వయోజన విద్య రాష్ట్ర సంచాలకులు



ప్రజాస్ఫూర్తి , జన్నారం:ఎన్ఐఎల్పి ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా అక్షర కేంద్రాల్లో చదువు నేర్చుకుంటున్న పయోజనులకు జన్నారం మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎస్ ఏ టి. ఎస్ ఐ ఓ ఎస్ పరీక్షను నిర్వహించారు.ఈ పరీక్షా కేంద్రాన్ని వయోజన విద్యాశాఖ రాష్ట్ర సంచాలకులు ఏ శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి ఒక్కరూ చదువుకోవాలని, మంచిర్యాల జిల్లాను వంద శాతం అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన వారు ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ కూడా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాశాఖ ప్రాజెక్టు అధికారి ఎం.శ్రీనివాస్,సుమన్, ఏపిఎం లలిత కుమారి,సిసి విజయలక్ష్మి, వివో అధ్యక్షురాలు విజయ శారద, వివోఏలు రవీందర్, భాగ్య, జ్యోతి, శాంతి, శ్వేత, విజయ, అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ గా పోటీ చేయుటకు నాకు అవకాశం కల్పించండి



గరిడేపల్లి ,ప్రజాస్ఫూర్తి : నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం తన పేరును పరిశీలించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ని కలిసి బయోడేటా ఇచ్చి, అవకాశం కల్పించమని విజ్ఞప్తి చేసిన టిపిసిసి రాష్ట్రప్రధాన కార్యదర్శి డాక్టర్ వట్టికూటి రామారావు గౌడ్. మూడు దశాబ్దాలుగా విద్యార్థి నాయకుడిగా, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడిగా జైలుకు వెళ్లి, అనేక కేసులు ఎదుర్కొన్నాను. ఈనాడు, ఆంధ్ర జ్యోతి, టివి9లలో జర్నలిస్టు గా, హైకోర్టు న్యాయవాదిగా, సుప్రీంకోర్టు ఎన్ రోల్డ్ అడ్వకేట్ గా ఉన్నాను. అనేక సామాజిక, వామపక్ష ఉద్యమాల్లో క్రియాశీలక పోరాటాలు చేశాను. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా నాకు అవకాశం ఇవ్వగలరని మంత్రి కి విజ్ఞప్తి చేశాను. ఈ కార్యక్రమంలోటిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాదు సత్యం గౌడ్ ఉన్నారు.

కోటి పార్థివ లింగాల ప్రతిష్ఠాపనకు దాతల సహకారం

బాసర గోదావరి తీరంలో స్థలం సమకూర్చేందుకు ముందుకొచ్చిన దాతలు



లింగాల ఘణపురం/జనగామ, ప్రజా స్ఫూర్తి : బాసర క్షేత్రంలోని గోదావరి తీరంలో ద్వాదశ జ్యోతిర్లింగ మందిరానికి ఈశాన్య దిశలో కోటి పార్థివ లింగాల స్తూపం ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రతిష్ఠాపనకు అవసరమైన స్థలాన్ని సమకూర్చేందుకు పలువురు దాతలు ముందుకు రావడం విశేషమని నిర్వాహకులు తెలిపారు. భక్తుల నుంచి సమర్పించబడుతున్న పార్థివ శివలింగాలను ఈ ప్రదేశంలో భక్తిశద్ధలతో ప్రతిష్ఠించనున్నట్లు పేర్కొన్నారు.

తెలంగాణ చరిత్రలో త్యాగం, ధైర్యం, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ

బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



జగద్గిరిగుట్ట,ప్రజాస్ఫూర్తి: తెలంగాణ చరిత్రలో త్యాగం, ధైర్యం, నిబద్ధతకు ప్రతీకగా నిలిచిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీఅని బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమంతో రాష్ట్ర సాధనకై పోరాడిన మహోన్నత నేత కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని ఆదివారం జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ వద్ద నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొలుకులజగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, పద్మశాలి సంఘం సభ్యులు మునిపల్లి జనార్ధన్, దత్తాత్రేయ, బేతి గోపాల్, హరి నారాయణ, అనంతరాములు, లక్ష్మీనరసింహులు, తోటరాములు, నాయి కోటి ప్రభాకర్, ప్రవీణ్, ఎల్లన్న, రాము, రవీంద్రబాబు, జయ రాములు, పుప్పాల వెంకటయ్య, రమేష్, ప్రవీణ్, నాయకులు మల్లేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, పాపిరెడ్డి, బిక్షపతి, ఎండి. ఆజమ్, సాజిత్, ముంతాజ్, బ్రహ్మానంద చారి, హనుమంతు, జయ కృష్ణ, చంద్రశేఖర్, మహిళా నాయకురాలు త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో కొలన్ హన్మంత్ రెడ్డి ప్రత్యేకపూజలు



కుత్బుల్లాపూర్,ప్రజాస్ఫూర్తి:నిజాంపేటలోని శ్రీ శ్రీ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో నిర్వహించిన పూజా కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, డివిజన్ అధ్యక్షులు కోటపాటి మురళీ, బొమ్ము వెంకటేశ్వర రెడ్డి, వరగాణి వాసు, కొలన్ జీవన్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షురాలు ఇందిరా, శ్రీదేవి, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు షకీల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆలేటి శ్రీనివాస్, రమేష్, మధుసూదన్ రెడ్డి, మురళీ, మద్ది నారాయణ రెడ్డి, బోయిని వెంకటేష్, లడ్డు,నిర్వాహకులు, డిఎస్పి ఇన్ట్మేస్ట్ డైరెక్టర్లు మహమూద్, జి. శివకుమార్, సురేంద్ర కుమార్ యాదవ్, ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

చెట్టుకు ఉరివేసుకుని రైతు మృతి



బచ్చన్నపేట/జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా లోని బచ్చన్నపేట మండల శివారులోని ఆలేరు రోడ్డులో విషాద ఘటన చోటుచేసుకుంది. లిమ్రా ఫంక్షన్ హాల్ ఎదురుగా వ్యవసాయ బావి సమీపం లో పెద్దచిట్టి దుర్గారెడ్డి (60) అనే రైతు చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. ఘటనకు గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

ఎస్.ఐ.ఆర్ పై నిరసనగా నేడు కాంగ్రెస్ ర్యాలీ



జనగామ, ప్రజాస్ఫూర్తి : జిల్లా కేంద్రంలో నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నారు. ఓ ట్ల చోరీ, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్)లో ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ ఏఐసీసీ పిలు పు మేరకు ఈ కార్యక్రమం చేపడుతు న్నట్లు డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీనారాయణ తెలిపారు. ఉదయం 10 గంటలకు నెహ్రూ పార్క్ నుంచి కలెక్టరే ట్ వరకు ర్యాలీ నిర్వహించి,అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి వినతిప త్రం సమర్పించనున్నట్లు తెలిపారు. ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, అర్హులైన ప్రతి పౌరుడి ఓటు హక్కును పరిరక్షించాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, యశ స్విని రెడ్డి, ఇన్‌చార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నేతృత్వంలో జరిగే కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆమె పిలుపునిచ్చారు. సమావేశంలో మారుజోడు రాంబాబు, లక్ష్మీనారాయణ నాయక్,మాజిద్ అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

పబ్బు రాజు గౌడ్ తల్లి వజ్రమ్మ మృతి


- దండు మల్కాపురంలో అంత్యక్రియలు
- నివాళులర్పించిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రధాన అనుచరుడు, మునుగోడు నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ మాతృమూర్తి పబ్బు వజ్రమ్మ శనివారం రాత్రి మృతి చెందారు. చౌటుప్పల్ మండలం దండు మల్కాపూరంలోని పబ్బు రాజు గౌడ్ నివాసానికి ఆదివారం పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తరలివచ్చి వజ్రమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంలు వేరు వేరుగా రాజు గౌడ్ నివాసానికి చేరుకుని వజ్రమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పబ్బు రాజు గౌడ్ తో పాటు ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తమ తీవ్ర సానుభూతిని తెలియజేస్తూ ధైర్యం చెప్పారు. అలాగే గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ ఈడ్దుల మస్తాన్ బాబు, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గిర్మటి నిరంజన్ గౌడ్, మాజీ ఎంపీపీలు తాడూరి వెంకట్ రెడ్డి, చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, వెలగ సుజాత రాజశేఖర్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, డిసిసిబి మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, సింగిల్ విండో వైస్ చైర్మన్ పర్నె శివారెడ్డి, శ్రీ ఆండోల్ మైసమ్మ దేవస్థానం చైర్మన్ కంచర్ల అశ్విన్ రెడ్డి, శ్రీ రామాలయం చైర్మన్ బొబ్బిళ్ళ మురళి, కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు వజ్రమ్మ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్, మునుకుంట్ల నరసింహా గౌడ్, దేప శ్యాంసుందర్, పల్లె శేఖర్ రెడ్డి, బచ్చనగోని గాలయ్య, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కుటుంబసభ్యులనుపరామర్శించారు.అనంతరం నిర్వహించిన వజ్రమ్మ అంత్యక్రియలలో ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధుమిత్రులు, గ్రామస్తులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని తుది వీడ్కోలు పలికారు.

లో ఓల్టేజ్ విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- రూ.2.45 కోట్లతో ఫతేషాపూర్‌లో 33/11 కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభం



రఘునాథపల్లి/జనగామ, ప్రజాస్ఫూర్తి :గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఆదివారం రఘునాథపల్లి మండలం ఫతేషాపూర్‌లో రూ.2.45 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు.నియోజకవర్గంలో, లో ఓల్టేజ్ సమస్యను అధిగమించేందుకు ఎనిమిది కొత్త సబ్‌స్టేషన్లు మంజూరు చేయించగా, నాలుగు పూర్తయి అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. మిగిలిన నాలుగు పనులు తుది దశలో ఉన్నాయని, త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు.రఘునాథపల్లి మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ను 230కేవీ సబ్‌స్టేషన్‌గా మార్చేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం పతేషాపూర్, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో రూ.30 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమ సంఘం మురిమడుగు నూతన కమిటీ ఎన్నిక



ప్రజాస్ఫూర్తి , జన్నారం:జన్నారం మండలంలోని మురిమడుగు రైతు సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు రైతు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా కొండ గొర్ల కాంతయ్య, ఉపాధ్యక్షులుగా మెంగని వెంకటేష్ ,జాడి రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా గద్దల పవన్ కుమార్, కోశాధికారిగా శాఖపురం శంకర్ ,కార్యవర్గ సభ్యులుగా అడాయి మాణిక్ రావు,గుండారపు మహేష్, ఎనగందుల పోశం, అమరకొండ రాయలింగు, సిరికొండ చిన్నాన్న,జెగ్గిశెట్టి రవి కిరణ్, రత్నం నరసింహులు, కుంబాల రాయమల్లు, ముప్పిడి మోసే, అజ్మీర రవీందర్ నాయక్, పూసం సోనేరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం తమ వంతు కృషి చేస్తామని,ప్రభుత్వం నుండి రైతులకు అందవల్సిన రాయితీలు,రుణాలు సకాలంలో వచ్చేలా కృషి చేస్తామని అన్నారు.

ఎల్లంల గ్రామానికి 'కైలాస రథం' వితరణ



జనగామ,ప్రజాస్ఫూర్తి : మండలం లోని ఎల్లంల గ్రామానికి 2002 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం అంతిమ యాత్ర వాహనం (కైలాస రథం) ను వితరణ చేశారు.పుట్టి పెరిగిన ఊరిపై మమకారంతో గ్రామస్తుల చిరకాల వాంఛను నెరవేర్చేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.గ్రామ పంచాయతీ కార్యాల య ప్రాంగణంలో సర్పంచ్ దేవునూరి సతీష్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్ద ల సమక్షంలో కైలాస రథాన్ని పంచాయతీకి అప్పగించారు.వివిధ రంగాల్లోస్థిర పడినప్పటికీ గ్రామ సేవకు ముందుకు వచ్చిన 2002 ఎస్సెస్సీ బ్యాచ్‌ను గ్రామ స్తులు అభినందించారు. ఈ సందర్భం గా పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్ద లు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్‌పై ప్రజలకు ప్రేమ తగలేదు: కేటీఆర్

హైదరాబాద్: బీఆర్ఎస్ (BRS)కు అధికారం మాత్రమే పోయిందని.. పార్టీ పట్ల ప్రజలకు ఉన్న ప్రేమ ఇంకా తగ్గలేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (KTR) అన్నారు. కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. శంషాబాద్‌లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్‌లో ఒక్క ఇటుక కూడా వేయలేదన్నారు. శాంతిభద్రతలు సైతం సరిగా లేవని.. పోలీసులు కూడా కాంగ్రెస్ నేతల మాటలే వింటున్నారని ఆరోపించారు. పారిశ్రామిక వేత్తలు చాలా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రెండేళ్లలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందన్నారు.

రోజా పువ్వులను తలపించే అందం, కార్నేషన్‌లను మరిపించే ఆకారం... పియోనీ పూల సొంతం. పెంచుకునే ప్రదేశానికీ, అలంకరించిన చోటుకీ వన్నె తెచ్చే ఈ మొక్క గురించి మీకు తెలుసా?



మైమరిపించే.. పియోనీ అందాలు!

అందం, సంపద, ప్రేమ, గౌరవాలకు చిహ్నంగా భావించే పియోనీ పూలు ఆసియాతోపాటు యూరప్, అమెరికాల్లోని పలు ప్రాంతాల్లో విరివిగా కనిపిస్తాయి. రెండు వేల ఏళ్ల క్రితం నుంచీ చైనీస్ వంటకాల్లోనూ, ఔషధాల్లోనూ వాడుతున్నారట. మనదేశంలోనూ ఇవి పెరుగుతాయి. ప్రాంతాన్ని బట్టి హిమాలయన్ పియోనీ, మమేఖ్, కశ్మీర్ మిడ్... అంటూ ఒక్కో పేరుతో పిలుస్తున్నారు. ఈ మొక్కలు ఒక్కసారి నాటితే వందేళ్ల పాటు బతికేయగలవు. కాబట్టే ఎక్కువమంది వీటిని పెంచుకోవడానికి ఆసక్తి చూపిస్తారట. నీలం మినహా తెలుపు, గులాబీ, ఎరుపు, పసుపు, ఊదా వంటి వర్ణాల్లోనూ విరబూస్తాయి. పరిమాణంలో పెద్దవిగా సువాసన కలిగి ఉంటాయి. అంతేకాదు, ఇవి రకాన్ని బట్టి తీపి, గులాబీ, సిట్రస్, మసాలా... వంటి సువాసనలూ వెదజల్లుతాయట.

ఎలా పెంచాలంటే...

పియోనీ దుంపల్ని నేల ఉపరితలం నుంచి 12 అంగుళాల కింద నాటుకుంటే చాలు. కుండీల్లోనూ బాగా నిలదొక్కుకుంటాయి. అయితే కాస్త పెద్ద పరిమాణంలో ఉన్నదాన్ని ఎంచుకోవాలి. నీరు నిలవని సారవంతమైన మట్టిని ఎంచుకోవాలి. సూర్యకాంతి నేరుగా తగిలేలా చూసుకోవాలి. అంటే కనీసం 6-8 గంటల పాటు ప్రత్యక్షంగా తగలాలి. నీళ్లను క్రమం తప్పకుండా పోయాలి. కానీ, అవి నిలిచిపోకుండా చూసుకోవాలి. ఒకటికంటే ఎక్కువ మొక్కలు నాటినప్పుడు వాటి మధ్య 2-3 అడుగుల దూరం ఉండేలా చూసుకోవాలి.ఎందుకంటే,ఇవి కాస్త పెద్దగా పెరుగుతాయి.పియోనీ మొక్కలకు నైట్రోజన్ అధికంగా ఉన్న ఎరువులు వేయకూడదు. ఆకులు ఎక్కువగా, పూలు తక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. బదులుగా ఎన్‌పీకే 5:10:10 సమగ్ర ఎరువు లేదా బోన్‌మీల్‌ని నెలకోసారి ఇవ్వాలి. సంవత్సరానికి ఒకసారి మొక్క చుట్టూ ఉన్న మట్టిని తవ్వి కంపోస్ట్ వేయాలి. ఈ మొక్కలకు పురుగులు వచ్చే అవకాశం తక్కువ. అప్పుడప్పుడూ చీమలు చుట్టుముడతాయి. బూడిద రంగు పురుగులు, తెగులు కనిపిస్తాయి. ఇలాంటప్పుడు వ్యాధి సోకిన కొమ్మల్ని తొలగించి ఆకుల్ని శుభ్రపరిస్తే చాలు. ఫంగిసైడ్, వేపనూనె వంటివి ఉపయోగించొచ్చు.



రామాయణ పోస్టర్ రిలీజ్

రామాయణ సినిమా నుంచి కొత్త పోస్టర్‌ను మేకర్స్ ఆదివారం రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో సీతారాముడిలా రణభీర్‌కపూర్, సాయిపల్లవి డివైన్ లుక్‌తో అభిమానులను ఆకట్టుకుంటున్నారు. చేతిలో విల్లుతో రాముడిగా రణభీర్‌కపూర్, కాషాయచీర ధరించి సాయిపల్లవి కనిపిస్తున్నారు. వారితో పాటు లక్ష్మణుడిగా రవిదూబే ఈ పోస్టర్‌లో దర్శనమిచ్చారు. వారి వెనుక దట్టమైన అడవి, ఎత్తయిన రాతి కొండలు కనిపిస్తున్నాయి. ఈ కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీ పార్ట్ వన్ దీపావళికి థియేటర్లలోకి రాబోతుంది. ఈ సినిమాలో రావణాసురుడిగా కేజీఎఫ్ హీరో యశ్ కనిపించబోతున్నాడు. యాక్టర్‌గానే కాకుండా ఈ సినిమాకు యశ్ కో ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరిస్తోన్నాడు.



ఇన్‌స్టాలో నయా రికార్డ్

టాలీవుడ్ హీరోయిన్ శ్రీలీల ఇన్‌స్టాగ్రామ్‌లో నయా రికార్డును నెల కొల్పింది. ఆమె పెట్టిన ఓ పోస్ట్‌కు ఏకంగా 11 మిలియన్లకుపైగా లైక్స్ వచ్చాయి. ఇండియన్ యాక్టర్స్ పరంగా హయ్యెస్ట్ లైక్స్ వచ్చిన ఇన్‌స్టా పోస్ట్‌ల్లో ఒకటిగా ఈ పోస్ట్ నిలిచింది. మేకప్ రూమ్‌లో హెయిర్‌స్టైలిష్ట్ శ్రీలీలను రెడీ చేస్తోండగా.. మరాఠీ సూపర్ హిట్ పాప్ సాంగ్ తమ్మీ చమ్మీ లక చక లక సాంగ్‌ను ఫన్నీగా పాడుతూ ఆమె కనిపించింది. శ్రీలీల పాట పాడిన తీరు నెటిజన్లను ఆక-ట్టుకుంటోంది. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వెరలైంది. 11.1 మిలియన్ల లైక్స్ రాగా.. 36 వేల కామెంట్లు వచ్చాయి. సరదా పోస్ట్‌కు 258 మిలి యన్ల వ్యూస్ వచ్చాయి. రశ్మిక, తమిళ సీఎం విజయ్, కియారా అద్వానీ తర్వాత స్థానంలో శ్రీలీల నిలవడం విశేషం.





ఓటీటీలోకి నా వైఫ్ మిస్సింగ్

18 ఏళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత కొత్త బంగారు లోకం జోడీ వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్ మళ్లీ తెలుగు ప్రేక్ష కుల ముందుకు రాబోతుంది. అయితే సినిమాతో కాదు. వీరిద్దరు కలిసి ఓ మిస్టరీ థ్రిల్లర్ వెబ్‌సిరీస్ చేశారు. ఈ వెబ్‌సిరీస్‌కు నా వైఫ్ మిస్సింగ్ అనే టైటిల్‌ను ఖరారు చేశారు. త్వరలో ఆహా ఓటీటీలో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కాబోతుంది. ఈ వెబ్‌సిరీస్‌కు స్వాతి ప్రకాష్ దర్శకత్వం వహిస్తున్నారు.

నారాయణమ్మ పాట వచ్చేసింది

వెంకటేష్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతోన్న మూవీ ఆదర్శ కుటుంబం. ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ను మేకర్స్ ఆదివారం విడుదల చేశారు. ఈ పాటలో వెంకటేష్‌తో పాటు హీరోయిన్ శ్రీనిధిశెట్టి, నివేథా పేతురాజ్, డింపుల్ హయతి కలిసి నటించారు. జానపద శైలిలో సాగిన ఈ పాటను మంగ్లీ ఆలపించగా తమన్ మ్యూజిక్ అందించారు. లిరిక్స్, ముగ్గురు హీరోయిన్ల గ్లామర్, విజువల్స్ ఈ పాటకు హైలైట్‌గా నిలిచాయి. నారా యణమ్మ పాట ప్రస్తుతం యూట్యూబ్‌తో పాటు ఇతర మ్యూజిక్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో ట్రెండింగ్‌లో ఉంది. అక్టోబర్ 9న ఈ మూవీ థియేటర్లలో సందడి చేయబోతోంది. హారిక హాసిని క్రియేషన్స్ పతాకంపై చినబాబు ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



రణబాలిపై డాక్యుమెంటరీ సిరీస్..

- **రేపటి నుంచి ఫస్ట్ ఎపిసోడ్**

విజయ్ దేవరకొండ, రష్మిక జంటగా నటి స్తున్న రణబాలి సినిమాపై ఓ డాక్యుమెంటరీ సిరీస్ రాబోతుంది. రణబాలి నెవర్ ఫర్ గెట్ ది ట్రూత్ పేరుతో తెరకెక్కిన ఈ సిరీస్ నాలుగు ఎపిసోడ్స్‌తో యూట్యూబ్‌లో ఫ్రీగా స్ట్రీమింగ్ కాబోతుంది. యూట్యూబ్‌లో రేపటి నుంచి ఫస్ట్ ఎపిసోడ్ 'ది ఫెమైన్ వి ఫర్ గాట్', ఈ నెల 30న సెకండ్ ఎపిసోడ్ 'ది హిస్టరీ వి ఫర్ గాట్', అక్టోబర్ 2న మూడో ఎపిసోడ్ 'ది మెన్ వి ఫర్ గాట్స్ విడుదల కా నున్నాయి. నాలుగో ఎపిసోడ్ 'ది లాస్ట్ లోడ్స్ రిలీజ్ డేట్‌ను త్వరలో ప్రకటించనున్నారు. రణబాలి కథేమిటి? నటీనటులు, సాంకేతిక నిపుణుల కష్టాన్ని ప్రత్యక్షంగా ఈ డాక్యు మెంటరీలో వివరించనున్నారు.



దేవసేన పాత్రలో పూజా

అరవింద సమేత వీర రాఘవ తర్వాత ఎన్టీఆర్, పూజా హెగ్డే కలిసి మరో సినిమా చేయబోతు-న్నారు. సుబ్రహ్మణ్యస్వామి కథతో తెరకెక్కుతోన్న ఈ సినిమాకు గాడ్ ఆఫ్ వార్ అనే టైటిల్ ఖరారు చేసినట్లు సమాచారం. ఈ మైథాలజీ మూవీలో హీరోయిన్‌గా బుట్టబొమ్మ పూజా హెగ్డే ఛాన్స్ దక్కించుకున్నట్లు ప్రచారం జరు గుతోంది. కియారా అద్వానీతో పాటు పలువురు స్టార్ హీరోయిన్ల పేర్లు వినిపించాయి. మైథాలజీ మూవీకి తగ్గ గ్రేస్, ఛార్మ్ బుట్ట బొమ్మలో ఉండటంతో ఆమెను హీరోయిన్‌గా తీసుకోవాలని డైరెక్టర్ త్రివిక్రమ్ ఫిక్స్ అయినట్లు చెబుతోన్నారు. ఇంద్రుడి కుమార్తె దేవసేన పాత్రలో పూజా హెగ్డే కనిపించనున్నట్లు ప్రచారం జరు గుతోంది. ప్రీ ప్రొడక్షన్ పనులు దాదాపు తుది దశకు చేరుకున్నట్లు సమాచారం.





Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.